
18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 02 డిసెంబర్ 2024 | పేజీలు 13

# దుర్గం అభివృద్ధే నా ధ్యేయం

**ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు**

**ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిపించిన దుర్గం ప్రజలకు ఎంత చేసినా తక్కువేనని, ముఖ్యమంత్రి సహకారంతో రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లులో శనివారం జరిగిన ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి సహకరించిన అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాత్రికేయులు, పకడ్బందీ బందోబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ 6 నెలల కాలంలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని హామీలను చంద్రబాబు ఇవ్వడం ఈ ప్రాంత ప్రజలపై ఆయనకున్న అభిమానం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆయన పర్యటనతో జిల్లా, రాయ దుర్గం నియోజకవర్గానికి ఎన్నో ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఆయన స్పష్టంగా పలు హామీ లు ఇచ్చారన్నారు.

మిగతా 2లో

# ఆ ఉద్యోగి ఇంట్లో.. గదులు అద్దెకివ్వబడును

- దేవాలయ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ ప్రైవేట్ రూములు ఏర్పాటు
- దేవాదాయశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆ ఉద్యోగి అవినీతి పనులు
- దేవాలయ గదుల కోసం వస్తే తనకు చెందిన ప్రైవేట్ రూములకు తరలింపు

**నెట్టికంటి ఆలయంలో 18 ఏళ్లుగా సీటు వదలని జూనియర్ అసిస్టెంట్**

ఎక్కడైనా మూడు లేదా నాలుగు సంవత్సరాలు విధులు నిర్వర్తించి ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యే అధికారులను చూసి ఉంటాము. లేకుంటే ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యి అక్కడ నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించి మళ్లీ ఇక్కడికి వచ్చే అధికారులను చూసి ఉంటాము. కానీ ఈ దేవాలయంలో పనిచేసే కొందరు అధికారుల తీరు నిబంధనలకు విరుద్ధంగా ఉందని చెప్పవచ్చు. ఏళ్లు గడుస్తున్నా సీటు వదలకుండా అవినీతికి పాల్పడుతున్నారని చెప్పవచ్చు.

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్



దేవాలయ ఉద్యోగికి చెందిన ప్రైవేటు రూములు

**వివరాల్లోకి వెళ్తే..**

**నిబంధనలు గాలికి... పైసలు జేబుల్లోకి :** గుంతకల్ మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచినది. ఈ దేవాలయంలో ఎంతో మంది ఉద్యోగస్తులు సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే వారిలో కొందరు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని చెప్పవచ్చు. ఈ దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నటువంటి నాగేశ్వర్ రెడ్డి ఒక దేవాదాయ అధికారిగా ఉంటూ కసాపురం గ్రామంలోనే తన సొంత ఇంట్లో ప్రైవేట్ రూములు ఏర్పాటు చేసుకున్నాడు. అవి కూడా ఏసీ నాన్ ఎసి గదులను ఏర్పాటు చేసుకొని దాదాపు వెయ్యి నుంచి 2 వేలు వరకు అద్దె వసూల్ చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా దేవాలయానికి చెందిన గదుల కోసం వచ్చేటువంటి భక్తులకు అక్కడ ఉన్నటువంటి ఇతనికి తెలిసిన కొందరు సిబ్బంది ఈ దేవాలయానికి చెందిన గదులు ఖాళీగా ఉన్న

మిగతా 03



# హెచ్ఐవిని చిన్న వ్యాధిగానే పరిగణించాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదని, ఈ వ్యాధిని సాధారణ బిపి, షుగర్ లాంటి చిన్న వ్యాధిగానే పరిగణించాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా వైద్య శాఖ అధికారి మంజువాణి తో కలిసి కలెక్టర్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులను ఆదరించాలని, హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదని దీనికి చికిత్స కూడా ఉందని పేర్కొన్నారు. వ్యాధి బారిన పడిన వారికి హెచ్ఐవి 2017 యాక్ట్ వీరికి అండగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మంజువాణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారికి స్మారగా గుర్తుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా

మిగతా 02



# డివైఈవో డొంక కదిలేనా?

**కార్పొరేట్ రా'బడి'గా తెలివి మీరిన వ్యవహారం...**

- ఉత్తర్వులు లేదా పత్రిక ప్రకటనలు ఇవ్వకుండా వాట్సాప్ గ్రూపులలో మెసేజ్ లు దేనికి సంకేతం...
- విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఆ అధికారి వైఖరిని కథనంగా ప్రచురించిన 'నేటి దినపత్రిక సూర్య'..
- విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో ఉపాధ్యాయులకు చుక్కలు చూపుతున్న డిప్యూటీ..
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించకపోతే.. విద్యాశాఖలో మరింత దుర్భర పరిస్థితులు..

04

# పుట్టగొడుగుల్లా.. ప్రైవేట్ క్లినిక్కులు..!

**ప్రాణాలు కోల్పోతున్న అమాయక ప్రజలు**

**నరక కూపాలుగా ప్రథమ చికిత్సా కేంద్రాలు**

**పట్టించుకోని ఆరోగ్య శాఖ**



మండల కేంద్రమైన పామిడి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా అమాయక ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీ వైద్యులు చెలగాటమాడుతున్నారు.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అవగాహన రాహిత్యంతో ప్రజలకు ఇష్టారాజ్యంగా వైద్య సేవలందించి ప్రాణాల మీదకి తెస్తున్నారు. మేము చెప్పిందే రోగం.. చేసిందే వైద్యం అన్నట్టుగా ఆర్ఎంపీల తీరు వివాదాస్పదమవుతోంది. వైద్యం వికటించి మరణిస్తే ఏం పర్వాలేదు.. భూమి మీద నూకలు చెల్లాయి.. చనిపోయాడు. ఏదైనా ఉంటే సామరస్యంగా మాట్లాడి సెటిల్మెంట్ చేసుకుందాం అంటూ పేదోడి ప్రాణానికి రేటు ఫిక్స్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పామిడి మండలంలో కోకొల్లలు. ఇంత జరుగుతున్నా ఆరోగ్యశాఖ ఏమాత్రం పట్టించుకోకపోవడం

మిగతా 2లో



# ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండేలా చూడాలని పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆదివారం జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు విభాగము, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ సంయుక్తంగాపచ్చ జెండా ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కాలేజ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్, సుభాష్ రోడ్డు మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ కు చేరుకుంది. సప్తగిరి సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి హెచ్ఐవి నియంత్రణకు పాటుబడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండేలా చూడాలని, ప్రస్తుతం హెచ్ఐవి జిల్లాలో తగ్గుముఖం పట్టిందని, హెచ్ఐవి పూర్తిగా నిర్మూలించడానికి వైద్య ఆరోగ్యశాఖ తోపాటు మిగతా

మిగతా 3లో

## పుట్టగొడుగుల్లా..
# ప్రైవేట్ క్లినిక్కులు..!

మొదటి పేజీ తరువాయి

తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మండల కేంద్రమైన పామిడి పట్టణంలో 15 ప్రథమ చికిత్సా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా 17 ప్రథమ చికిత్సా కేంద్రాలు న్నాయి. పట్టణంలోని ప్రథమ చికిత్సా కేంద్రాలు నడుపుతున్న ఆర్ ఎంపీ వైద్యులే ఇత రుల పేర్లతో మెడిక ల్ స్టోర్లు సైతం నడుపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం మెడికల్ స్టోర్లు ఏర్పాటు చేసుకున్నారు. పల్లెల్లో ఏమాత్రం ప్రమాణాలు పాటిం చకుండా దర్జాగామెడికల్ అండ్ జనరల్ స్టోర్ అంటూ మందు లు విక్రయిస్తున్నారు. వీరు ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం పాటించడం లేదన్న విమర్శలు లేకపోలేదు. పల్లె ప్రజల అమాయకత్వమే వీరికి కాసుల వర్షం కురిపిస్తోంది. ఒకటి రెండు సందర్భాలలో కాలం చెల్లిన మందులను వినియోగించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆందోళనలు జరిగిన దాఖలాలు లేకపోలేదు. మనల్ని ఎవ్వడా ఆపేది అన్నట్లుగా కొందరు సీనియర్ ఆర్ఎంపీలు లెక్కలేనితనంతో ఆరోగ్యశాఖాధి కారులను బహిరంగంగానే తూలనాడడం విశేషం. ఆర్ఎంపీల వైద్యం వికటించి ఎందరో మృతి చెందినా ఎవరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. జిల్లా ఆరోగ్య వైద్యశాఖాధికారులు ఎవరైనా పర్యటన, సందర్శనకు వస్తే ఆఘమేగాల మీద ప్రథమ చికిత్సా కేంద్రాలు, వారి మెడికల్ స్టోర్లు మూతపడిపోవడం విశేషం. అధికారులు అలా పామిడి పొలిమేర దాటగానే టక్కున ప్రథమ చికిత్సా కేంద్రాలు, మెడికల్ స్టోర్లు తెరచుకోవడం కొస మెరుపు.

**ప్రథమ చికిత్స సేవలు మాత్రమే అందించాలి**

డాక్టర్ సుధాకర్, పీహెచ్సీ వైద్యాధికారి, ఎద్దులపల్లి.



ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స సేవలు మాత్రమే అందించాలి. సూదిమం దులు విని యోగించరాదు. అలాగే సెలైన్ బాటిల్స్ పెట్టరాదు. కొంద రు సూదిమందు, సెలైన్ బాటిల్ పెడుతున్నట్లు దృష్టికి వచ్చింది. పల్లెల్లో కొందరు ఆర్ఎంపీలు ఇష్టారాజ్యం గా సేవలందిస్తున్నా రని తెలిసింది. ఎవరైనా నిబంధ నలను అతిక్రమిస్తే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటాము.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేది ఎన్నడు??

**దాదాపు 5 ఏళ్లు కావస్తున్న పూర్తికాని నిర్మాణ భవనాలు??**

**విద్యాశాఖ అధికారుల వైఫల్యం**





డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాల పనులకు గత వైసీపీ ప్రభుత్వం 2020-2021 సంవత్సరంలో నాబార్డ్ నిధులు కింద రూ. 1 కోటి 60 లక్షలు కేటాయించింది... అయితే బేస్మెంట్ దశలోనే గత ఐదేళ్లపాటు కొనసాగింది. దీంతో విద్యార్థులకు బోధన కష్టంగా మారింది.. దీంతో విద్యార్థులకు చెట్ల కిందనే విద్యాభ్యాసం నిర్వహిస్తున్నారు .. ఈ పాఠశాలలో దాదాపు 1100 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు . ఈ నేపథ్యంలో గదుల కొరత ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఎక్కువ చానా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. కనీసం ఐదు సంవత్సరాలు గడుస్తున్న బేస్ మెంటే కే పరిమితమైన దుస్థితి నెలకొంది. హీరేహాళ్ కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అంటూ అధికారులపై స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం మారిన పాఠశాల భవన నిర్మాణాలు మొదలుపెట్టేరా అనే ఆశతో విద్యార్థి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, త్వరగా నిర్మాణ పనులు పూర్తయ్యేలాగా చూడాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు... ఈ విషయమై ఎస్ ఎస్ ఏ ఇంజనీర్ రవిని వివరణ కోరగా పనుల్లో జాప్యం వాస్తవమేనని, అయితే నిధుల కొరతా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ పుష్పలత మరియు వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సంద ర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ గత 20 ఎండ్ల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్ఐవి, ఎయిడ్స్ సేవలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలియజేశారు.ప్రస్తుతం 40 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 500 మందికి ఎయిడ్స్ కేసులు గుర్తించినట్లు తెలియజేశారు. ఏఆర్టీ మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శింగనమల నియోజకవర్గ ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ వెంకటపతి, వహీదా బేగం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలిసిన మహాలక్ష్మి అమ్మవారపు అమావాస్య సందర్భంగా ఆదివా రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారు ఉదయం నుంచి కుంకుమార్చన, గంగపూజ, గోపూజ, ప్రత్యేక హోమాలు, నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపా రు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారు కు మొక్కులు తీర్చుకున్నారు.

## యువతిపై దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మూడవ రోడ్డుకు చెందిన పల్లవి అనే యువతిపై వారి కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచారు. తీవ్ర రక్త గాయాలతో ఆమె హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకుంది. ఇంట్లో గొడవ నేపథ్యంలో తనపై తన కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తీవ్ర గాయాలతో తాను పోలీస్ స్టేషన్ కు వెళ్లానని దీంతో వారి సూచనల మేరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నానని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంను ఆదివారం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం వివిధ అనుబంధ సంఘాల కమిటీ నిర్మాణం సమీక్షకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధు మాదిగ, మాది ఉద్యోగుల సమైక్య రాష్ట్ర నాయకులు అమర్నాథ్ జిల్లా ఉపాధ్యక్షులు కసాపురం వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కదిరప్ప మాదిగ, వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొనడం జరిగింది.

## దుర్గం అభివృద్ధే నా ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో అత్యవసరమైన హంద్రీనీ వా తొలిదశ లో మల్యాల నుంచి జీడిపల్లి దాకా విస్తరించడానికి ప్రకటన చేశారన్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన జీడిపల్లి, బీటీపీకి కృష్ణాజలాలను తరలించే పనులు పూర్తట చేయడానికి హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.అలాగే 36-ఏ ప్యాకేజీ కింద ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలలో 64 వేల ఎకరాల భూములకు నీరిచ్చే పనులు పూర్తి చేయడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో రాయదుర్గం రూరల్, కణేకల్లు మండలాల్లో అదనం గా 24,500 ఎకరాల భూములకు నీరిచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. తుంగభద్ర ఎగువ కాలవ అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ తయారుచేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు.నేమకల్లు సమగ్రాభివృద్ధికి కార్యాచరణ తయారు చేయాలనికలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే డి.హీరేహాళ్ పదమర వైపున పర్క్యులేషన్ ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేయమని , అలాగే స్టీల్ పరిశ్రమల పార్క్ కు ప్రతిపాదనలు తయారీకి ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా ప్రతినిధులు, అధికారుల సహకారంతో రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి శాయశక్తులా కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**- మండల విద్యాశాఖ అధికారులు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలో 2024 డిసెంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రత్యేక ఆధారం కేంద్రం అందుబాటులో ఉంటుందని మండల కేంద్రంలోని పరిసర గ్రామాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు చాపిరి ఎర్రి స్వామి, తిమ్మప్ప తెలిపారు. ఆదివారం మండల విద్యాశాఖ అధికారులు విలేకరులతో మాట్లాడారు. సోమవారం (నేడు) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని గుర్తు చేశారు. వజ్రకరూర్ గ్రామంలోని అన్ని పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు, సమీప గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఒరిజినల్ బార్కోడ్, లేదా క్యూఆర్ కోడ్ కలిగిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ ( పాఠశాల రికార్డులతో సరిపోల్చదగినవి) విద్యార్థి ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, తల్లిదండ్రుల ఆధార్ కార్డులతో కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. విద్యార్థి తో పాటు తల్లి లేదా తండ్రి ప్రత్యేక ఆధార్ సెంటర్ కు హాజరై విద్యార్థి ఆధార్ కార్డు నందు సవరణలు చేయించుకోవాలని తెలిపారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి... శవంతో కుటుంబ సభ్యుల నిరసన



కూడేరు, మేజర్ న్యూస్ :ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని, చోళ సముద్రం గ్రామానికి చెందిన కురుబ శివ ట్రాన్స్ఫార్మర్ల ఫీజులేస్తూ కరెంట్ షాక్ గురై మృతి చెందాడు. దీంతో మృతుడు బంధువులు కుటుంబ సభ్యులు శవంతో మృతికి కారణమైన వ్యక్తి ఇంటి ముందు నిరసన దిగారు. పోలీసులు అందించిన వివరాల మేరకు చోళ సముద్రం గ్రామానికి చెందిన నాప నాగరాజు తోటలో ట్రాన్స్ఫార్మర్ లో ఫీజులు పోవడంతో కురుబ శివతో ఫీజులు వేయించడానికి వెళ్లారు. ఫీజులు వేస్తున్న సమయంలో కరెంట్ సరఫరా కావడంతో షాక్ గురైన శివ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. దాదాపు నెల రోజులపాటు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. మృతుడికి భార్య ఆశ తో పాటు ఆరు నెలలు చిన్నారి ఉండటంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు నాప నాగరాజు ఇంటి వద్ద శవంతో నిరసనగ దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధితులతో చర్చించిన ఫలితం దక్కలేదు. మృతికి కారణమైన నాప నాగరాజు రావాలని బాధితులకు న్యాయం జరిగే వరకూ శవాన్ని ఇక్కడి నుండి తరలించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు చేసేదేమీ లేక శాంతిభద్రత సమస్య రాకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హెచ్ఐవిని చిన్న వ్యాధిగానే
# పరిగణించాలి..

మొదటి పేజీ తరువాయి

హెచ్ఐవి బాధ్యతలతో కలసి సహపంక్తి భోజనం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. జిల్లా ఎయిడ్స్, టీబి అధికారి తిప్పయ్య మాట్లాడుతూ 15 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని కళాశాలల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామ న్నారు. క్లస్టర్ ప్రోగ్రాం అధికారి వేంపల్లి భాస్కర్ మాట్లాడుతూ హెచ్ఐవి అనే వ్యాధి ఒక సాధారణ జబ్బు అని, దీనికి చికిత్స ఉందని, యువత ఈ కార్యక్రమాన్ని అవగాహనతో ముందుకు తీసుకు వెళితే హెచ్ఐవి సోకకుండా మన జిల్లాను హెచ్ఐవి రహిత శ్రీ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దవచ్చునన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల తో పాటు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖలో అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందికి అధికారులు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## గ్రామంలో చోరీ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడి పత్రి మండల పరిధిలోని పులిపొద్దుటూరు గ్రామంలో ఆదివారం రెండు ఇళ్లలో చోరీ జరిగినట్లు తాడిపత్రి రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. వివరాల మేరకు చోరీ లో నాలుగు బంగారు కమ్మలు పోయినట్లుతెలిపారు. ప్రస్తుతం జరిగిన చోరీపై విచారణ జరుగుతున్నట్లు సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

# పేదలు నివసించే కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం గుత్తి రోడ్డు జగ్జీవన్ రామ్ కాలనీలోని ఆంజనేయ స్వామి గుడి నుండి భీమిరెడ్డి నగర్ వరకు మట్టి రోడ్డు ఉండడంతో నేసే కాలనీ, గుజిరి కాలనీ, భీమిరెడ్డి నగర్ లలో నివసించు ప్రజలు దాదాపుగా 500 కుటుంబాలు వర్షం వస్తే వర్షపు నీరు అంతా రోడ్లమీద నిలబడి పోతూ ఉండడంతో ప్రజలు బురదలోనే తొక్కుకుంటూ వాహనాలను నడుపుకుంటూ వారి ఇండ్లకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చిన ఇప్పటివరకు సీసీ రోడ్లు మాత్రం వేయడం లేదని కాలనీలలో నివసిస్తున్న ప్రజలు మునిసిపల్ అధికారుల మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగ్జీవన్ రామ్ కాలనీలో సీసీ రోడ్లు మురికి కాలువలు లేకపోవడంతో ఇండ్లలోని మురికి నీరు ఇండ్ల ముందర పోతూ ఉంటే భరించలేని వాసన వస్తుందని తెలుపుతూ బాధపడుతున్నారు.



ఈ విషయాన్ని తెలుసుకుని మా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఆ కాలనీలలో సందర్శించి రోడ్ల దుస్థితిని కాలవలు లేకపోవడాన్ని చూసి ప్రజలతో మాట్లాడడం జరిగినది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పై కాలనీలను సందర్శించి వెంటనే సిసి రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి, జిలాన్, సత్తార్, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు నారాయణ, రాందాస్, భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అన్ని శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబీదేవి మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, హెచ్ఐవి పట్ల ప్రజలందరికీ అవగాహన కలిగించేందుకు హెచ్ఐవి తో ప్రభావితమైన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ప్రపంచ ఎయిడ్స్ రోజు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం'హక్కుల మార్గాన్ని అనుసరించండి–నా ఆరోగ్యం నా హక్కు' అని నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.

**ఉమ్మడి అనంతపురం జిల్లాకు నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు:**

ప్రపంచ ఎయిడ్స్ దినం 2024 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు నాలుగు అవార్డ్ లభించాయి.

1. పరీక్షల నిర్వహణ విభాగంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఐసీటీసీ, అనంతపురం
2. హెచ్ఐవి వ్యక్తులకు ఉత్తమ సేవలు గాను ART సెంటర్, అనంతపురం
3. తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవి సంక్రమించకుండా తీసుకునే చర్యలకు గాను ఆర్డీటీ ఆసుపత్రి, బత్తలపల్లి
4. రక్త సేకరణ మరియు అత్యధిక స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను రక్త నిధి హిందూపూర్ రాష్ట్రస్థా అవార్డులు తీసుకోవడం జరిగింది. – ఈ ర్యాలీలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి అనుపమ జేమ్స్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా సూపర్వైజర్ జీవీ రమణ, డిస్ట్రిక్ న్యూక్లియస్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఆర్ఆర్పి కోఆర్డినేటర్ గిరిధర్, అనంత నెట్వర్క్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు, రామకృష్ణారెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సుజాత, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈటి గంగాధర్, రైట్స్ క్రిష్ణప్ప, హెచ్ఈ సత్యనారాయణ, పీఎంఓ నాగన్న, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, రైట్స్ సిబ్బంది, లింక్ వర్కర్స్, ఎన్ వై కే, ఆర్ఆర్పి, ఇండియన్ రెడ్ క్రాస్, స్థానిక ఆర్ట్స్ కాలేజ్, ఎస్ఎస్బిఎన్ కాలేజ్ విద్యార్థులు, వివిధ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ భవనంలో ఉత్తమ సేవలు అంది హెచ్ఐవి కేంద్రాలకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేయడం జరిగింది.




# ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోండి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పోకలు వద్దని ఆర్డిటి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ ఆర్డిటి హాస్పిటల్ నందు రోగులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ నా ఆరోగ్యం నా హక్కు ప్రపంచ ఎయిట్ దినోత్సవం మొదటిసారిగా 1988 సంవత్సరంలో ప్రారంభించారు అన్నారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచ ఎయిడ్స్ దినం ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం కోసం మరియు ప్రపంచ వ్యాప్తంగా దీన్ని ఎదుర్కోవడానికి అందరిని దగ్గర చేసే ఒక కార్యక్రమం అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశం ఏమనగా హెచ్ఐవి బారిన పడిన వారి హక్కులకు రక్షించడం నా ఆరోగ్యం నా హక్కు అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, కిరణ్ కుమార్, సాధన. సింధు, మేనేజర్ నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ ఫజిల్, కౌన్సిలర్ వరలక్ష్మి, నరేంద్ర, అశోక్, సిస్టర్ ఉమా, సుమ, ఆర్ టి టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం కల్వర్టుకు ఢీకొన్న ఘటనలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేదీ కాలువపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టునుఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయినా సంఘటన తెలిసిందే. గాయపడిన యువకులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఇద్దరు యువకులు కోమాలోకి వెళ్లడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ సురేష్(చోటు) (22) అనే యువకుడు ఆదివారం సాయంత్రం మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

### శోభాయమానం..

# అమావాస్య కార్తీక దీపోత్సవం

## విద్యుత్తు దీపాలతో వెలుగులీలిన గవి మఠ ప్రాంగణం





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ ప్రాంగణం అమావాస్యను పురస్కరించుకొని కార్తీక దీపాలతో ఆదివారం వెలుగులీనింది. పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు, ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వాముల పర్యవేక్షణలో గవి మఠం సహాయ కమిషనర్ కె. ఆదిశేష నాయుడు ఆధ్వర్యంలో ప్రసిద్ధ గవి మఠంలో అమావాస్య కార్తీక దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, వేడుకగా, శోభాయ మానంగా నిర్వహించారు. అమావాస్య కార్తీక దీప మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 5 నుంచి 6గంటల వరకు సుప్రభాత సేవ, అనంతరం శ్రీ గవి సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రథమ పీఠాధిపతి జగద్గురు శ్రీ కరిబసవ రాజేంద్ర మహా స్వాముల జీవ సమాధికి రుద్రాభిషేకం, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం గవి మఠం వేదికగా ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వాములు అర్చకులతో కలిసి గవి సిద్దేశ్వర స్వామికి, ప్రథమ పీఠాధిపతి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వాముల కు ప్రత్యేక పూజలు ఆచరించారు. తదనంతరం జ్యోతిని వెలిగించి హర హర శంభో శంకర, ఓం నమశ్శివాయ అన్న శివనామ స్మరణతో అమావాస్య కార్తీక దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణము నుంచి వేలాదిగా తరలివచ్చిన మహిళలు కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ ఎస్ఐ జనార్దన్ నాయుడు, అమ్మ తొలి దైవం వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ గౌడ్, పంచాయతీ వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, వీరశైవ సంఘం ప్రతినిధులు, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, కరిబసి, గణేష్ , పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

## 7న అనంతపురం జిల్లా ముస్లింల మహాసభ కార్యక్రమం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ముస్లిం సోదరులు మేధావులు మరియు ధార్మిక పండితులు అన్ని జమాత్ ల సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ జాతీయ సమైక్యత మరియు దేశాభివృద్ధి లో ముస్లిం మైనార్టీల భాగస్వామ్యం అలాగే దేశంలో ముస్లిం మైనార్టీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు అనే అంశంపై ఈనెల డిసెంబర్7న శనివారం శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది కావున ముస్లిం మైనార్టీ సోదరులందరూ ఈ బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఆలిండియా జమ్మితుల్ ఉల్ మా – ఏ –హింద్ అనంతపురం శాఖ వారు ఒక ప్రకటన ద్వారా కోరారు.

## డిసెంబర్ 1 నుండి జనవరి 10 వరకు నిత్య అన్నదాన కార్యక్రమం : ప్రధాన కార్యదర్శి రాఫా ప్రకాష్



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో డిసెంబరు 1వ తేదీ నుండి జనవరి 10వ తేదీ 41 రోజులు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు అన్నదానం ట్రస్టు ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ తెలిపారు. ఆదివారం గురు స్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ప్రకాష్, నాగభూషణం, సుబ్రహ్మణ్యం, సుధాకర్, శివయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి అన్నదానం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ మాట్లాడుతూ కనేకల్ ప్రజల సహకారంతో అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో 41 రోజులపాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవిత కాలంలో ఒక్కసారి రూ. 10116లు చెల్లించినచో ప్రతి సంవత్సరం వారి పేరు మీద అర్చనలు వివిధ అభిషేకాలు చేయించి ప్రతి సంవత్సరం ఒక్కరోజున వారి పేరు మీద అన్న వితరణ కార్యక్రమం నిర్వహించబడును తెలిపారు. రూ. 2,500లు చెల్లించినచో ఒక్కరోజు మాత్రమే వారి పేరు మీద అర్చనలు అభిషేకలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును అని తెలిపారు. ఈ సందర్భంగా నా ఉదయాన్నే అయ్యప్ప స్వామి వారికి గంగపూజ, అభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల వేసిన అయ్యప్పలు భక్తాలు తదితరులు పాల్గొన్నారు.

### ఆ ఉద్యోగి ఇంట్లో...

# గదులు అద్దెకివ్వబడును

▸▸ మొదటి పేజీ తరువాయి




కూడా కాసుల ఆశించి గదులు లేవని మాకు తెలిసిన ప్రైవేట్ గదులు తక్కువ ధరకు ఇప్పిస్తామని చెప్పి ఈయనకు సంబంధించినటువంటి గదుల వద్దకు పంపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో దేవాలయ ఆదాయానికి గండి పడుతుంది. ఈ తతంగం ఎన్నో ఏళ్లుగా జరుగుతూ ఉన్న దేవాలయంలో పనిచేసే పై అధికారులకు ఈ విషయం తెలిసిన అందరూ మౌనం వహిస్తున్నారు.

**ఎంతో మంది వస్తు పోతున్న ఈయన లోకల్ :**

నాగేశ్వర్ రెడ్డి దాదాపు 18 ఏళ్లుగా ఈ దేవాలయంలోనే పనిచేస్తున్నాడు. ఈ 18 ఏళ్లలో ఏదో ఒకసారి తూతు మంత్రంగా ఇతర ప్రాంతానికి బదిలీ అయ్యి కొన్ని నెలలు మాత్రమే అక్కడ విధులు నిర్వహించి తిరిగి ఇక్కడికే వచ్చి తిష్ట వేశాడు. ఇతను ఇక్కడే రికార్డు అసిస్టెంట్ గా చేరి ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్ గా కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్నాడు. కొన్ని ఏళు గా సీటు వదలకుండా ఇక్కడే ఉండి అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**ప్రైవేట్ గదులు ఉండకూడదని ఎవరూ చెప్పలేదు**

దేవాలయంలో అధికారిగా పని చేస్తూ ప్రైవేట్ గదులు పెట్టుకోకూడదని నాకు ఎవరు చెప్పలేదు. ఎన్నో సంవత్సరాలుగా గదులను కొనసాగిస్తున్న. ఇన్ని ఏళ్లలో ఇతర ప్రాంతానికి బదిలీ అయి అక్కడ విధులు నిర్వహించి మరి ఇక్కడికి వచ్చాను.

నాగేశ్వర్ రెడ్డి.
దేవాలయ జూనియర్ అసిస్టెంట్

# డివైఈవో డొంక కదిలేనా?

ఆ ఆ రైజి ఉన్న సమయంలో పలు విద్యాసంస్థలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన వ్యవహారం ఇప్పుడు తెరపైకి వస్తోంది. ఆ కార్పొరేట్ (శ్రీ చైతన్య, నారాయణ కాదు) విద్యాసంస్థల పై ఈ డిప్యూటీ డిఇఓ కు ఎందుకంత ప్రేమ. ఆది నుంచి వివాదాస్పదమవుతున్న ఆ అధికారి జాబ్ బయోగ్రఫీ.. విద్యాసంస్థల నుంచి అమ్యామ్యాలు.. విద్యా హక్కు చట్టం ఉల్లంఘించిన పాఠశాలల పట్ల ఉదాసీనంగా వ్యవహరించిన వ్యవహారాలు విపులంగా మరో కథనంలో..




డిప్యూటీ డిఇఓ వక్రమార్గం పై జులై 8నే బహిర్గతం చేసిన నేటి దినపత్రిక సూర్య

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఆ అధికారి వైఖరిని కథనంగా ప్రచురించిన 'నేటి దినపత్రిక సూర్య'..

విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో ఉపాధ్యాయులకు చుక్కలు చూపుతున్న డిప్యూటీ..

## కార్పొరేట్ రా'బడి'గా తెలివి మీరిన వ్యవహారం...

**ఉత్తర్వులు లేదా పత్రిక ప్రకటనలు ఇవ్వకుండా వాట్సాప్ గ్రూపులలో మెసేజ్ లు దేనికి సంకేతం..**

**జిల్లా కలెక్టర్ దృష్టి సారించకపోతే.. విద్యాశాఖలో మరింత దుర్భర పరిస్థితులు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** డివైఈవో.. అనంతపురం ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ అధికారి వ్యవహారం ఇప్పుడు జిల్లా విద్యాశాఖలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ అధికారి తెలివి మీరిన ( కార్పొరేట్ రా'బడి') వైఖరిని కథనం రూపంలో నేటి దినపత్రిక సూర్య జులై 8వ తేదీన ప్రచురించింది. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరించిన తీరు పట్ల పత్రిక కథనాలు, విద్యార్థి ఉద్యమాలే ఆదాయ వనరులుగా మార్చుకున్న వ్యవహారాన్ని పూస గుచ్చినట్టుగా చెప్పాం. అయితే అప్పట్లో అప్పుడే ఎన్నికల ఫలితాలు రావడం, నూతన ప్రభుత్వం ఏర్పడడం వల్ల ఉన్న హడావిడిలో విద్యాశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో ఈ అధికారి చేతివాటం విచారణ వరకు వెళ్లలేదు. దీంతో తనను ఎవరు ఏమి చేయలేరన్న భ్రమలో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయులను, తనిఖీల పేరిట పాఠశాలలకు వెళ్లిన సమయంలో అక్కడ పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులను తన నోటి దురుసుతో తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నాడన్న ఆరోపణలు అధికమయ్యాయి.

### జిల్లా కలెక్టర్ దృష్టి సారించకపోతే విద్యా శాఖలో మరింత దుర్భర పరిస్థితులు..!!

అనంతపురం ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులకు చుక్కలు చూపుతున్నాడు. తన నోటి దురుసునే వాక్చాతుర్యంగా భ్రమించే ఈ అధికారి పలువురు ప్రధానోపాధ్యాయులను సైతం వదల్లేదు. కళ్యాణ్ దుర్గం బాలికల హై స్కూల్ కు తనిఖీల పేరిట పలుమార్లు వెళ్లిన ఈయన మహిళ ఉపాధ్యాయుల పట్ల వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం రేపింది. కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా డిప్యూటీ డిఇఓ వ్యవహార శైలిపై అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూడా చెప్పినట్లు విద్యాశాఖ వర్గాల బోగట. అనంతపురం జిల్లా విద్యాశాఖలో మోనార్క్ గా వ్యవహరిస్తున్న ఇలాంటి వారిపై జిల్లా కలెక్టర్ దృష్టి సాధిస్తారా.. ఇప్పటికైనా డిప్యూటీ డిఇఓ అవినీతి డొంక కదులుతుందా..?




జులై 8న డివైఈఓ తీరుపై నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన కథనం

## కాశీ విశ్వేశ్వరునికి భస్మాభిషేకం

### భస్మాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలిసిన శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కార్తీక అమావాస్యను పురస్కరించుకొని ప్రదోషకాలంలో కాశీ విశ్వేశ్వరునికి అర్చకులు నందు, శంకరయ్య శర్మ, చంద్రశేఖర్ శర్మ, గిరి స్వాములు వేదమంత్రోచ్చరణతో ఘనంగా భస్మంతో భస్మాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఓం నమశ్శివాయ అనే నామస్మరణతో భక్తిశ్రద్ధలతో భక్తులు పెద్ద ఎత్తున హాజరై భస్మాభిషేకాన్ని కనులారా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరిసే చంద్రశేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ సమేత అమరలింగేశ్వర స్వామికి కళ్యాణోత్సవం






**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సంజీవ నగర్ లో వెలసిన శ్రీ శ్రీ వేదమాత గాయత్రి దత్తాత్రేయ అమర లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కార్తీక అమావాస్యను పురస్కరించుకొని శ్రీ గౌరీ సమేత అమరలింగేశ్వర స్వామికి కళ్యాణోత్సవం అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో కనులారా వీక్షించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అరకొరగా సరఫరాపై పట్టించుకోని అధికారులు..!

### పక్కదారి పడుతున్న పాలు - గుడ్లు... ?

### అయినా నోరెత్తని అంగన్వాడీలు..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు, ఆ ప్రాంతాల పరిధిలోని గర్భవతులు- బాలింతలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ఖర్చు చేస్తూ సరఫరా చేస్తున్న పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాలకు అరకొరగా సరఫరా అవుతున్నట్టు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం అంగన్వాడీలకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ సంపూర్ణ పోషణ కిట్లను సరఫరా చేస్తుండగా, క్రింది స్థాయిలో సరఫరా చేసే ఏజెన్సీలు- కొందరు అధికారులు కుమ్మక్కై అంగన్వాడీలకు అరకొరగా సరఫరా చేస్తూ మిగిలిన సరుకును దారి మళ్లిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా వాటిలో మూడు వేలకు పైగా అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి. అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వం ప్రతినెల అటుకులు, రాగి పిండి, చిక్కి, బెల్లం, ఖర్జూరం, పాలు, కోడిగుడ్లు తదితర వాటిని మంజూరు చేస్తుండగా, వీటిని సరఫరా చేసే ఏజెన్సీలు అరకొరగా సరఫరా చేస్తూ పెద్ద మొత్తంలో వాటిని పక్కదారి పట్టిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నెలలో నాలుగు విడతలుగా కోడిగుడ్లు తదితర వాటిని సరఫరా చేయాల్సిన ఏజెన్సీలు, నెలలో మొదటి వారం, చివరి వారంలో ఆ నెలకు సంబంధించి రెండు విడతల సరుకును ఒకేసారి సరఫరా చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఎక్కువ భాగం సెంటర్లకు ఒకే సమయంలో రెండు విడతలకు సంబంధించిన సరుకును సరఫరా చేస్తూ ట్రాన్స్ పోర్ట్ ఖర్చును మిగిలించుకుం టున్నారు. ఒక కేంద్రానికి నెలలో నాలుగు సార్లు సరఫరా చేస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని భావించిన ఏజెన్సీలు నెలలో ఒకేసారి రెండు విడతలకు సంబంధించిన సరుకును సరఫరా చేస్తూ మరో రెండు విడతలకు సంబంధించిన సరుకును సరఫరా చేయడం లేదని తెలుస్తోంది. గత ఎనిమిది నెలల కాలం నుంచి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం సరైన సమయంలో పంపిణీ జరగకున్నా, వాటిపట్ల సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోని సిడిపిఓల తో పాటు ప్రాజెక్టు డైరెక్టర్ తరచూ కేంద్రాలకు వెళుతున్నప్పటికీ ఈ విషయంపై ఎందుకు దృష్టి సారించడం లేదో అర్థం కాని విషయంగా మారింది. ఏజెన్సీ నిర్వాహకులతో ఎప్పటికప్పుడు చర్చించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రతివారం గుడ్లు, పాలు తదితర వాటిని పంపిణీ చేయించాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారన్నది అంతుపట్టడం లేదు. గుడ్లు, పాలు తదితర వాటిని సక్రమంగా పంపిణీ చేయని గుత్తేదారుడుపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నట్టు సమాచారం. ఈ విషయంపై "సూర్య"ప్రతినిధి ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వరలక్ష్మిని వివరణ కోరగా నెలలో నాలుగు విడతలతో సరుకులను కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉంటుందని, అలా పంపిణీ చేయని ఏజెన్సీలకు బిల్లులు నిలిపివేయడం జరుగుతుందన్నారు.శ్రీ నందన ఏజెన్సీ యొక్క టెండర్ నవంబర్ నెలకు ముగుస్తుందని, కొత్త ఏజెన్సీలు డిసెంబర్ నుంచి సరుకు పంపిణీని ప్రారంభిస్తాయ న్నారు. గతంలో అరకొరగా సరఫరా చేసిన ఏజెన్సీకి ఇప్పటికే బిల్లుల చెల్లింపులు జరిగినందున వాటిపై ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.



## రోడ్లపై గుంతలు పూడ్చివేత..

రొళ్ల మండలం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులు, గుంతల పూడ్చివేత కొనసాగు తోంది ఈ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల రత్న గిరి రోడ్డులో గుంతలు పూడ్చివేత జరిగినది రోడ్లలోని గుంతల్ని పూడ్చివేసి రోడ్లు బాగు చేస్తూ ఉండడంతో ప్రయాణం సురక్షితంగా సాగుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్న వాహన చోదకులు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



## ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం..

రొళ్ల మండలం న్యూస్: రొళ్ల మండలం దొడ్డేరి పంచాయతీలో గల పిల్లిగుండ్లు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ లు నిర్వహించి అనంతరం బ్రహ్మశ్రీ పితా మహ సుభాష్ ప్రీతి జయ వారి ఆశీస్సులతో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం శ్వాసకు సంబంధించిన శిక్షణ మరియు యోగ ధ్యానం కార్యక్రమాలు కర్ణాటక బెంగళూరు రమ్య,మరియు అమృత,గారి ధ్యాన శిక్షణ కార్యక్రమం ఆలయ ఆవరణంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా మండలంలోని రెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా నే వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటించుకునే వ్యాధి కాదని.. తగు జాగ్రత్తలు తీసుకుంటే నిర్మూలించవచ్చు నున్నారు. ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అన్నారు ఎయిడ్స్ పై చర్చిద్దాం ఎయిడ్స్ నిశ్శబ్ద విప్లవమని దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి పి హెచ్.సి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

పరిగి మేజర్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా ఆదివారం రౌడీ షీటర్లు పాత కేసులో ఉన్న నిందితులకు పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. అదేవిధంగా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పరిగి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రంగడు యాదవ్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ కి మండలంలోని రౌడీషీటర్లను పాత కేసులు ఉన్నా నిందితులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలగాలని అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లరాదని ఎక్కడినుంచైనా రౌడీషీటర్లపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవంటూ పేర్కొన్నారు. పూర్తిస్థాయి నిఘా ఉంటుందన్నారు.



## భవనాసి ప్రదీప్ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రానికి చెందిన భవనాసి వెంకట సుబ్బయ్య,జయలక్ష్మి కుమారుడు భవనాసి ప్రదీప్ కుమార్ కు యోగి వేమన యూని వర్సిటీ తరపున డాక్టరేట్ ప్రదానం చేశారు. భవనాసి ప్రదీప్ కుమార్ ధర్మవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు లెక్చ రర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కడప జిల్లా యోగి వేమన యూనివర్సిటీ నందు డిపార్ట్ మెంట్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగంలో హిట్ ట్రాన్స్‌ఫర్ ఎనాలిసిస్ అఫ్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్స్ విత్ రేడియేషన్ అండ్ యంహెచ్‌డి అను తీసిస్ విజయవంతంగా పూర్తి చేసినందుకు నవంబర్ 30వ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారంతో విజయవంతంగా పీహెచ్ డీ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.



## తలుపులమండలంలో చిరు జల్లులు..

తలుపుల, మేజర్ న్యూస్ : తుఫాన్ ప్రభావం కారణంగా మండల వ్యాప్తంగా ఆదివారం చిరుజల్లులు కురవడం జరిగింది. పగలంతా మేఘావృతమై ఉండటం కారణంగా చలి విపరీతంగా ఉండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. సోమవారం కూడా వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ , అధికారులు ప్రకటించడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. గ్రామాల్లోని పాత మిద్దెల్లో నివాసం ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# సీక్రెట్ ఐడి..
# ఎనీ డెస్క్.. ఎనీ వేర్..

- ఇట్స్ నాట్ ఏ స్మాల్ ఇష్యూ.. ఇట్స్ ఏ మెగా క్రైమ్.. – సి కె పల్లి నుంచి అనంతపురంకు గోప్యరహస్యాలు బట్టబయలు..
- ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో రిజిస్ట్రేషన్ శాఖ పాస్ వర్డ్ లు – ప్రభుత్వ ఆదాయానికి గండి..
- సర్కారు భూములు అన్యాక్రాంతమవుతున్న చోద్యం చూస్తున్న జిల్లా రిజిస్ట్రేషన్ అధికారులు..
- వివాదాస్పదమవుతున్న సికె పల్లి రిజిస్ట్రేషన్ శాఖలోని మహిళ జూనియర్ అసిస్టెంట్ తీరు...

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ లో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఇప్పటికే తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికార సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికార సిబ్బంది పేట్రేగిపోతున్నారు. ఇంతవరకు డబల్ రిజిస్ట్రేషన్, స్టాంపులు, చుక్కల భూములు, 08 ల్యాండ్ ల వంటి అక్రమాలకు పాల్పడ్డారు. గతంలో లాగా అవినీతి ఆరోపణలు వచ్చిన వెంటనే విచారణ చేసి వారి భరతం పట్టి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చి ఉండేది కాదేమో. జిల్లాస్థాయి అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో కిందిస్థాయి అధికార సిబ్బంది అక్రమార్జనలో కొత్త పుంతలు తొక్కుతున్నారు. అమ్యామ్యాల పరిధి దాటి రిజిస్ట్రేషన్ శాఖను అంగడి సరుకుగా అమ్మేస్తున్నారు.



### ఎనీ డెస్క్.. ఎనీ వేర్.. ఇట్స్ నాట్ ఏ స్మాల్ ఇష్యూ.. ఇట్స్ ఏ మెగా క్రైమ్..

రిజిస్ట్రేషన్ శాఖలోని అధికారులకు మాత్రమే యాక్సిస్ ఉండే ఐడి, పాస్వర్డ్ ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందన్న సమాచారం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడో సికేపల్లి లోని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో ఓపెన్ చేయాల్సిన ఐడి ని అనంతపురంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు పాస్వర్డ్ ద్వారా ఓపెన్ చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అవగతం అవుతుంది. సీక్రెట్ ఐడి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల చెక్ స్లిప్, డాక్యుమెంట్ ప్రిపరేషన్, అసైన్డ్, డాక్యుమెంట్ మానిటరింగ్, 08 ల్యాండ్ మానిటరింగ్, వాల్యుయేషన్ మానిటరింగ్ వంటి వి బహిర్గతమవుతాయి. ప్రభుత్వ ఆస్తులు.. ప్రభుత్వ రహస్యాలు అనర్హుల చేతుల్లోకి వెళ్తున్న జిల్లా రిజిస్టర్, రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి, జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇంత బహిరంగంగా ఈ వ్యవహారం జరుగుతుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేష్టలు డికి చూస్తుండడం గ్రహనీయం. ఎనీ డెస్క్.. ఎనీ వేర్.. ఇట్స్ నాట్ ఏ స్మాల్ ఇష్యూ.. ఇట్స్ ఏ మెగా క్రైమ్.. అని గుర్తెరిగి, తిన్నింటి వాసాల ను లెక్కపెట్టిన, పెడుతున్న అవినీతి అధికార సిబ్బందిపై చర్యలు అనే కోరడ ఝులిపించకపోతే ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండిపడడంతోపాటు, ఎంతో గోప్యంగా ఉండా ల్సిన రహస్యాలు కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతాయి.

### ఇప్పటికైనా.. జిల్లా రిజిస్ట్రార్, డిఐజి, జిల్లా కలెక్టర్ స్పందిస్తారా..?

చెన్నెకొత్తపల్లి రిజిస్ట్రేషన్ శాఖలోని ఆ మహిళ జూనియర్ అసిస్టెంట్ తీరు ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంసంగా మారింది. ఏకంగా పాస్వర్డ్ స్కాం విషయంలో ఆమె పాత్ర తీవ్ర దుమారం రేపుతోంది. ఎవరైనా డోంట్ కేర్ అంటున్న ఆ మహిళ జూనియర్ అసిస్టెంట్ పై జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా.. చేష్టలుడికి చూస్తుండిపోతారా..?

## అన్నదానం ద్వారా అన్నపూర్ణేశ్వరికి సేవ : జస్టిస్ ఉమాదేవి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈ సృష్టిలో మానజన్మ ఎంత ఉత్తమమైన జన్మని మరి ఏ ఇతర జంతువులకు పక్షులకు లేని అవకాశం ఒక మనిషికి మాత్రమే ఉందని అది ఏది అనగా సేవ అని ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా త్రికరణ శుద్ధిగా ప్రతి ఒక్కరూ సేవను సామాజిక బాధ్యతగా తీసుకొని తమ వంతుగా సహాయం చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమాదేవి అన్నారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జస్టిస్ ఉమాదేవి గారి ఆర్థిక సాయంతో స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద కార్తిక అమావాస్య పురస్కరించుకొని అన్న ప్రసాద్ వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఆమె ఆకలి తీర్చడమే నిజమైన సేవ అని దీని ద్వారా ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఎన్నో సంవత్సరాలుగా సాయి ట్రస్టు నిర్వహిస్తున్న నారాయణ సేవ ను అభినందించారు. అనంతరం శిశు గృహాలోని నవజాత శిశువులకు లాక్టోజిన్ పది ప్యాకెట్లను సాయి ట్రస్ట్ ద్వారా మహిళా శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి బాలసదన్ మేనేజర్ దీప్తిలకు అందించారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్



అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నవంబర్ నుండి వచ్చే సంవత్సరం నవంబర్ వరకు నూరు సేవా కార్యక్రమాలు చేయదల్చామని ఆయన తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ నిత్యము ఎన్నో రకములైన సేవా కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్న సాయి ట్రస్ట్ ను ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర నారాయణ కిషోర్ శిశు గృహ మేనేజర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టీఏ జట్టుపై పంచాయితీరాజ్ శాఖ జట్టు విజయం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఆర్డీటీ మైదానంలో ఆదివారం ప్రారంభమైంది. మొదటి మ్యాచ్‌లో జేఎన్టీయూ ఉద్యోగులు, పంచాయతీరాజ్ శాఖ జట్లు తలపడ్డాయి. మ్యాచ్‌లో మొదట బాటింగ్ చేపట్టిన జెఎన్‌టీఏ జట్టు 20 ఓవర్లు లలో 6 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. తరువాత వర్ల శంకర్ సారథ్యంలో బాటింగ్ చేపట్టిన పంచాయతీరాజ్ శాఖ జట్టు 2 వికెట్లు కోల్పోయి 18.2 ఓవర్లు లలో 156 పరుగులు



సాధించి,8 వికెట్ల తేడాతో గెలుపొందారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు బహుమతులు అందచేశారు.

### రాప్తాడు నియోజకవర్గంలో

# 51వేలు దాటిన టీడీపీ సభ్యత్వ నమోదు..

**-రాష్ట్రంలో 15వ స్థానంలో రాప్తాడు..**
**-టాప్ -5లో నిలిచేలా చూడాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు...**
**-4మండలాల వారు మరింత చురుగ్గా పని చేయాలని సూచన..**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు 51వేలు దాటిందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ ముత్యాలంపల్లి గ్రామంలో జరిగిన టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్వయంగా గ్రామస్థుల చేత సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా సునీత మాటాడుతూ గత ఏడాది 36వేలకు పైగా సభ్యత్వ నమోదు ఉండేదని.. ఇప్పుడు 51వేలు దాటిందన్నారు. డిసెంబర్ 1వతేది సాయంత్రానికి 51వేల, 2వందల మంది సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. సభ్యత్వ నమోదులో కృషి చేసిన అందరికీ సునీత అభినందనలు తెలిపారు. మండలాల వారిగా చూసుకుంటే... రాప్తాడు మండలంలో 12వేల 258మంది సభ్యులకు సభ్యత్వం అందించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఆ తర్వాత అనంతపురం రూరల్ మండలం 10వేల 109మంది, ఆత్మకూరు మండలం 8వేల, 883మంది , కనగానపల్లి మండలం 7వేల, 497మంది, రామగిరి మండలం 6వేల, 886 మంది, చివర స్థానంలో చెన్నేకొత్తపల్లి మండలం 5వేల, 561మంది సభ్యత్వ నమోదు చేశారన్నారు. ఆత్మకూరు మండలంలో గత 4రోజులుగా సభ్యత్వ నమోదు తక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా అనంతపురం రూరల్, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులు అవకాశం ఉన్నంత వరకు ఎక్కువ మందికి సభ్యత్వం చేయించాలన్నారు. నియోజకవర్గంలో 65వేలకు పైగా సభ్యత్వం ఇవ్వాలన్నారు. కేవలం వంద రూపాయలతో సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇప్పటికే మన పార్టీపై నమ్మకం పెరిగిందని.. సభ్యత్వ నమోదు గురించి ఇంకా కొంత మంది ప్రజలకు అవగాహన లేదన్నారు. వారికి దీని ప్రయోజనాలను చెప్పి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. సభ్యత్వ నమోదులో మనం టాప్-5లో ఉండేలా చూడాలని సునీత పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## ఎయిడ్స్ అవగాహన దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కె. హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే (ఎయిడ్స్ వ్యాధి అవగాహన దినోత్సవం)ను ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి డా బి గోపాల్ నాయక్ అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా: కె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న, ప్రజలలో అవగాహన పెంచి, ప్రాణాలను రక్షించడానికి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పాటిస్తున్నాము అని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌పై పోరాటంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేయడానికి వైరస్‌తో జీవిస్తున్న వారికి మద్దతునిచ్చేందుకు ఈ రోజు ప్రపంచ వేదికగా నిలుస్తుంది అన్నారు. 2024 సంవత్సరం నకుగాను థీమ్ "రైట్స్ పాత్: మై హెల్త్, మై రైట్!". ప్రతి ఒక్కరూ, ప్రతిచోటా, హెచ్ఐవి ప్రసారాన్ని నిరోధించే, సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించగల, అంతిమంగా అంటువ్యాధిని అంతం చేసే వనరులు, సేవలకు ప్రాప్యతకు అర్హులని థీమ్ నొక్కి చెబుతుంది అని తెలిపారు.యువకులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలని, అదేవిధంగా ఇతరులకు తెలియజేయాలని, జాగ్రత్తగా ఉండి క్రమశిక్షణగా, మంచి ఆలోచనలతో భవిష్యతును నిర్ణయించుకొని, ముందుకు నడవాలని తెలిపారు. మనం నిత్య జీవితంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరమని, ఎయిడ్స్ వచ్చిన వారిని వివక్ష చూపకుండా వారికి సమాజంలో బ్రతికేలాగా ధైర్యం ఇవ్వాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డా. ఎస్.చిట్టెమ్మ, ఎస్. పావని, ఎ.కిరణ్ కుమార్, మీనా, బి. ఆనంద్, శ్రీమతి హైమావతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**- ఉషశ్రీ చరణ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రతి కార్యకర్తకు అండదండగా ఉంటానని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షురాలు నియోజకవర్గం ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఆదివారంమండల పరిధిలోని నాగినాయన చెరువు తాండా, బుసయ్యగారి పల్లి గ్రామ కార్యకర్తల సమీక్షా సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల నాయకులతో కలిసి సమీక్ష సమావేశంను నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు బుసయ్య గారి పల్లి కమిటీలో అధ్యక్షుడు బోయ రామాంజనేయులు, ఉపాధ్యక్షులు అశ్వర్థప్ప, బీసీ సెల్ సురేష్, వైసిపి యూత్ బోయ నరేంద్ర, మహిళా అధ్యక్షురాలు బోయ ఆదిలక్ష్మమ్మ, రైతు విభాగం శ్రీరామ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ నాగినాయన చెరువు తండాకు కమిటీ లో భాగంగా అధ్యక్షులు రామా నాయక్, ఉపాధ్యక్షులు శివా నాయక్, యూత్ శ్రీనివాస నాయక్, రైతు విభాగం తిప్పే నాయక్, మహిళ అధ్యక్షురాలు దేవి బాయ్, కార్యదర్శి లక్ష్మీ నాయక్, సోషల్ మీడియా సేవా నాయక్, సంయుక్త కార్యదర్శి నారాయణ నాయక్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, జడ్పిటిసి అశోక్, పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, సర్పంచ్ ఆంజనేయులు నాయక్, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఒకరు మృతి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం పూలకుంట సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మహారాష్ట్రకు చెందిన మోహన్ పవార్ (77) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రంగసముద్రం సమీపంలో బొగ్గులు కాలుస్తూ జీవనం సాగిస్తున్న మహారాష్ట్ర అహ్మద్ నగర్ కు చెందిన మోహన్ పవార్ మరియు దీపక్ పవార్ లు చికెన్ తీసుకురావడానికి వేపలపర్తి క్రాస్ కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో , పూలకుంట సమీపంలో ఎదురుగా వస్తున్న పూలకుంట గ్రామానికి చెందిన శివలింగప్ప అనే వ్యక్తి ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మోహన్ పవార్ అక్కడికక్కడే మృతి చెందగా , మిగతా ఇద్దరూ గాయాలతో బయటపడినట్లు తెలిపారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు . గాయపడిన వారిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




**ధర్మవరం మేజర్ న్యూస్:**పట్టణంలోని ఏరియా ప్రభుత్వాస్పత్రి, ఐసీటీసీ, శక్తిమైత్రి మహిళా సంఘం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్. హెచ్ఐవీలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిప్యూటీడీఎంఅండ్‌హెచ్కి సెల్వియాసాల్మాన్ ప్రారంబించారు. ర్యాలీని ప్రదాన రహదారుల గుండా నిర్వహిస్తూ కాలేజ్ సర్కిల్కు చేరుకుని అక్కడ మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలోఎస్ఎంఎంఎస్ డైరెక్టర్ నారాయణమ్మ, శక్తి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణమ్మ, మేనేజర్ నవీన్కుమార్, వైద్యులు పుష్పలత, సురేశ్నాయక్, కిరణ్కుమార్, టీబీసూపర్వైజర్ బాషా,ఐసీటీసీ కౌన్సలర్ వనమాల, ల్యాబ్ టెక్నీషియన్ భార్గవి పాల్గొన్నారు.

## కాలభైరవస్వామి ఆలయంలో పూజలు, దీపోత్సవం



**ధర్మవరం మేజర్ న్యూస్:**పట్టణంలోని చక్రవర్తి థియోటర్ సమీపంలో ని కాలబైరవ స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్యపూజలు పూజారి ధనుం జయ ఆచారి నిర్వహించారు. కూష్మాండ దీపోత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహిం చారు. అమావాస్య సందర్భంగా ఆలయంలో పూజారి దోషనివారణపూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భకు బిలచేత అభిషేకాలు చేయించారు. సాయంత్రం ప్రదోషకాలం, అమావాస్య గడియల్లోకూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంబించారు. పలుప్రాంతాలనుంచి భక్తులు అదికసంఖ్యలో తరలివచ్చి దీపోత్సవంలో పాల్గొన్నారు. బైరవుని ఎదుట గుమ్మడికాయపై దీపాలు వెలిగించారు. అనంతరంభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో శ్రీ సాయి ప్రతిభ పాఠశాల దగ్గర కదిరి నుండి హిందూపురం వెళ్ళు రోడ్డు దెబ్బతిని గుంతలు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విజయాన్ని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ ద్రుష్టికి గ్రామస్తులు, ప్రయాణికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తీసుకెళ్లటంతో స్పందించిన మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. నేడు మరమత్తులు నిర్వహించారు. గ్రామస్తులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**- గురువు డా ఆర్ మానస**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ కాళహస్తిలో జరిగిన కార్తీక మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన మానస నృత్య కళా కేంద్రం వారి శిష్య బృందం నిర్వహించిన నిత్య ప్రదర్శన అక్కడ అందరిని ఆకట్టుకోవడం జరిగిందని గురువు డాక్టర్. ఆర్. మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆలయ కమిటీ వారితోపాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులు మాకు ఆహ్వానం పంపించడం జరిగిందని, దైవకార్యం మా వంతుగా ఒక అవకాశం రావడం పూర్వజన్మ సుకృతంగా భావించి అక్కడ వెళ్లి నాట్య ప్రదర్శన నిర్వహించడం జరిగిందని తెలిపారు. నాట్య ప్రదర్శనలో మా ద్వారా ఆన్లైన్లో 25 మంది ప్రత్యక్షంగా నేర్చుకున్న నలుగురు మొత్తం వెరిసి 29 మంది శిష్య బృందం నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈనాట్య ప్రదర్శనలో శివతాండవం, శివాష్టకం, మహాగణపతి, తిల్లానా అనే నాట్య ప్రదర్శనలు అక్కడి భక్తాదులను విశేషంగా ఆకట్టుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ధర్మవరం ద్వారా నాట్య ప్రదర్శన చేసిన తనుష్క, రేఖ, గౌతమి, శాంది లతోపాటు ఆన్లైన్లో నేర్చుకున్న వారు కూడా ఈనాటి ప్రదర్శన నిర్వహించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. తదుపరి ఆలయ కమిటీ వారు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులు కలిసి నాట్య ప్రదర్శన చేసిన వారందరితో పాటు గురువు మానసాను కూడా ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శనలు చేసిన వారితోపాటు మానస తల్లిదండ్రులు కృష్ణ, తులసి కూడా పాల్గొన్నారు.

## ఎస్సై మల్లికార్జున రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ఓబులదేవరచెరువు మండలం ఎస్సై మల్లికార్జునరెడ్డి కి విధులలో ఉత్తమ సేవలు అందించి పోలీస్ అధికారిగా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు కదిరప్ప, నాయకులు కలిసి ఎస్సై మల్లి కార్జున రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి దృశ్యాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కదిరప్ప మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో ప్రశంసా పత్రాలు అందుకోవాలని,ఉన్నతమైన పదవులు పొందాలని మనస్సు పూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పలక గంగన్న,శ్రీనివాసులు,పొట్ల తిరుపాల్, గాలివీడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ..

### - ర్యాలీని ప్రారంభించిన సీఐ నారాయణరెడ్డి



కదిరి టౌన్ ,మేజర్ న్యూస్: ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలో వైద్య సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి ర్యాలీని పట్టణ సి ఐ డివి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో యువత మేలుకో హెచ్ఐవి గురించి తెలుసుకో.. ఎయిడ్స్ వ్యాధిని దూరం పెడదాం వ్యాధిగ్రస్తుల్ని ఆదరిద్దాం.. హెచ్ఐవి నివారణ బాధ్యత మాజీ మీది మన అందరిదీ అంటూ ర్యాలీ లో నినాదాలు చేశారు. దానం చేయండి.. హెచ్ఐవి నివారించండి.. హెచ్ఐవి ఉందని భయపడడం అన్న ఏ పార్టీలో మందులు లభించును అని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్



అగలి మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయులు వరద రాజులు విచ్చేసి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్ మీ భవిష్యత్తుకు చాలా ఉపయోగకరమని విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టడానికి ఇది మంచి వేదిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి.రంగన్న, ఎం. చిత్రలింగప్ప, బి.వేమయ్య, కవిత, పార్థసారథి , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



కదిరి, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి శాఖ అధ్యక్షులుగా ఫక్రుద్దీన్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఆది వారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పాలేల రామాంజనేయులు ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో సచివాలయం ఎదుర్కొంటున్న సమస్యలను సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.. అనంతరం జిల్లా కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన రామాంజనేయులును కార్యవర్గ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో తాలూకా గౌరవాధ్యక్షులు ఆత్మారెడ్డి ,జిల్లా సంయుక్త కార్యదర్శులు గోపి నాయక్, రామచంద్రా రెడ్డి,తాలూకా ఉపాధ్యక్షులు, దేవ్లా నాయక్, రామచంద్రా రెడ్డి, సుధాకర్, ఉపేంద్ర రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయసం హరి ప్రసాద్, కోశాధికారి చిన్నయ్య శెట్టి, సంయుక్త కార్యదర్శులు రామ్ ప్రసాద్,ప్రసన్నకుమారి, జయ ప్రకాష్,ముసలి రెడ్డి, పాల్గొన్నారు.

## స్మశాన వాటికల్లో కంపచెట్లను తొలగింపు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని వెస్ట్ నరసాపురం పంచాయతీలోని గురుగుంట్ల,వెస్ట్ నరసాపురం గ్రామాలలోని స్మశానవాటికలలో వున్న కంపచెట్లను జేసిబి సహాయంతో శుభ్రం చేస్తున్నట్లు సర్పంచ్ గుజ్జల వెంకట రాముడు, పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు మాట్లాడుతూ వెస్ట్ నరసాపురం గ్రామంలోని స్మశానవాటిక పూర్తిగా కంపచెట్లు , చెత్తా,చెదారంతో నిండిపోయి ఉండడంతో వాటిని శుభ్రం చేసినట్లు తెలియజేశారు. పంచాయితీలోని నాగులగుడ్డం,గురుగుంట్ల, వెస్ట్ నరసాపురం, చిన్నజలాలపురం గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# సిఆర్పిఎఫ్ జవాన్ ఘన నివాళి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని దొన్నికోట గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ అమర జవాన్ రామ్మోహన్ వర్ధంతి సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నల్ల మాడ సీఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం దొన్నికోట గ్రామానికి వెళ్లి సిఆర్పిఎఫ్ అమర జవాన్ రామమోహన్ ఘాటు వద్దకు వెళ్లి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను దృశ్యాలతో ఘనంగా సత్కరించారు. రామ మోహన్ మరువలేను అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ క్యాంపు దొన్నికోట గ్రామానికి చేరుకుని నివాళులర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో 2014లో చతిస్గడ్ సరిహద్దుల్లో 14 మంది వీర జవాన్లు మృతి చెందారని వారిలో దొన్నికోట గ్రామానికి చెందిన రామమోహన్ ఒకరన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న రామ్మోహన్ ఘాట్ ను సందర్శించి నివాళులర్పించడం జరుగుతోందన్నారు. పది సంవత్సరాలు గడిచిన వారి కుటుంబ సభ్యులకు రామ మోహన్ మృతి తీరని లోటు అన్నారు దీంతో ప్రభుత్వం తరఫున అన్ని లాంఛనాలు పూర్తిచేసి నివాళులు పెంచినట్లు తెలిపారు. ఏఎస్ఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సజావుగా సాగిన ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష



మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 8 వ తరగతి విద్యార్థులకు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పరీక్ష ఆదివారం విద్యాధికారులు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ , హరే సముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతమ్మ హాజరు అయ్యారు. అనంతరం వారు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ ప్రశ్న పత్రాలను విడుదల చేశారు.మండల విద్యాధికారి బాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ , ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు చాలా ఉపయోగ పడుతుం దన్నారు., విద్యార్థులకు పరీక్షలు అంటే భయము పోగొట్టడానికి ఇది మంచి వేదికన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యాయులు దేవరాజు, లక్ష్మణమూర్తి,కరియన్న, నారాయణ నాయక్, వెంకటేశులు, నాగేంద్రప్ప, మహేష్ కృష్ణ,శివ శేషయ్య, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలలో 24గొర్రెలు అపహరణ

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి పుప్పాల గ్రామం నందు శుక్రవారం రాత్రి తమకు చెందిన 24 గొర్రెలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు అశోక్ కుమార్ మునీంద్ర భాస్కర్ రంగస్వామి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. తమ గ్రామానికే చెందిన రైతు హరి పొలం నందు గొర్రెలను కుంచినట్లు అయితే గుర్తుతెలియని దుండగులు తమ గొర్రెలను ఎత్తుకెళ్లినట్లు వారు ఫిర్యాదు చేశారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదానం



అమడగూరు, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా వీరబల్లి మండల పరిధిలో మొరవ కద వడ్డేపల్లి గ్రామానికి చెందిన డీఎస్పీ వేణుగోపాల్ తండ్రి బండ పల్లి వెంకటన్న 14వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలం లోని గాజులపల్లి గ్రామం సమీపాన ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం, పండ్లు పలహారాలు అందజేయడం జరిగింది. డీఎస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మా నాన్న వర్ధంతి సందర్భంగా ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అలాగే రానున్న రోజుల్లో కూడా అలాగే మా వంతు సహాయం ఆశ్రమానికి చేస్తూ ఉంటామని తెలియజేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ బండపల్లి వెంకటన్న ఆత్మ శాంతి చేకూరాలని ఆశిస్తూ డిఎస్పి వేణుగోపాల్ కు వృద్ధులు, ఆశ్రమం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మండల విద్యార్థి



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కొనుప్పల పాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 9వ తరగతి చదువుతున్న లోకనాథ్ త్రో బాల్ ఆటలో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చిన్న పెద్దన్న ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల స్థాయి ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పూతలపట్టు నందు నిర్వహించిన 14 సంవత్సరాల వయసులోపు విభాగంలో నిర్వహించిన త్రో బాల్ ఆటలో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి లోకనాథ్‌ను అభినందించారు.

# వడ్డెర సంఘ నాయకుల అభినందన సభ



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సైదాపురం వద్ద నున్న వడ్డెర కళ్యాణ మండపము నందు ఆదివారం వడ్డెర సంఘ నాయకులు అభినందన సభ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఖాద్రి వడ్డెర సంఘం అధ్యక్షులు డాబా గంగయ్య, వడ్డెర ఉద్యోగ సంఘ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకులు కలిసి ఇటీవల కదిరి పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహా ప్రతిష్టకు విశేష కృషి చేసిన నాయకులకు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో విగ్రహా ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని ఎమ్మెల్యేకు ఖాద్రి వడ్డెర సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. విగ్రహా ఏర్పాటుకు పలువురు దాతలు విరాళాలు అందజేశారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న ట్లు నాయకులు పేర్కొన్నారు. అలాగే వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటం చేయాలని నాయకులు తీర్మానించారు. కదిరిలో వడ్డెర కళ్యాణ్ మండపం నిర్మించుకునేందుకు అందరూ కలిసి తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు సంపంగి గోవర్ధన్, ఖాద్రి వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాబా గంగయ్య సీనియర్ నాయకులు సైదాపురం రమణ, ఉపాధ్యక్షులు నరసింహులు, కోశాధికారి చల్ల చంద్రశేఖర్ బాబు, ఆర్టీసీ ఉద్యోగులు రమణ ఆదినారాయణ గంగాధర్, కుటాగుల్ల గంగాధర్, అశోక్, కటకంవారి పల్లి అంజి, గంగన్న, నారాయణ, ప్రసాద్ ,ఈశ్వరయ్య, చంద్ర, ఉత్తప్ప, చిన్న, రమణ, శేఖర్, పార్థసారథి, శీన,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి హత్య కేసులో నిందితుల అరెస్టు – ఎస్పీ రత్న




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం ఆమదాల గొంది జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలుడి హత్య కేసులో 24 గంటలు గడవకముందే పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రత్న వివరాలను వెల్లడించారు. మడకశిర మండలం మరువపల్లి గ్రామానికి చెందిన పుష్పవతి కొన్నేళ్ల క్రితం భర్తతో విభేదాలు కారణంగా పుట్టినిల్లు అయిన మరుగుపల్లిలోనే కుమారుని చదివించుకుంటూ ఉంటోందని చెప్పారు. ఈ క్రమంలో ఆమెకు బంధువు వరుసైన అశోక్ కుమార్ అనే వ్యక్తి శారీరకంగా లొంగదీసుకుందేందుకు అనేక ప్రయత్నాలు చేశాడని తెలిపారు. విషయాన్ని పుష్పవతి పెద్దల దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామ పెద్దలు అశోక్ కుమార్ ను మందలించినప్పటి నుంచి ఆయన పుష్పవతిపై కక్షపెంచుకొని ఆమె ఇష్టంగా చూసుకుంటున్న కుమారుడిని చంపాలని పథకం రచించినట్లు తెలిపారు. అశోక్ కుమార్ కర్ణాటక రాష్ట్రం పావగడలో వివాహేతర సంబంధం కలిగి ఉన్న నాగలక్ష్మి అనే మహిళతో కలిసి బాలుడు హత్యకు కుట్ర పన్నినట్లు తెలిపారు. నవంబర్ నెల 28వ తేదీన ఆముదాల గొంది పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఆట బొమ్మలు తీసి ఇస్తానని నమ్మించి ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి గొంతు కోసి హత్య చేసి ముళ్ళపొదల్లో పడేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో బాలుడి తాతకు ఓ వ్యక్తి నుంచి ఫోన్ కాల్ రావడం పాఠశాలలో పిల్లాడు లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఫిర్యాదు అందే సమయానికి ఆలస్యం జరగడం వల్ల చిన్నారిని క్షేమంగా కాపాడలేకపోయామని ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కర్ణాటక సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్లతో నిఘాను కట్టుదిట్టం చేస్తామన్నారు. వివాహాలు చేసుకోకుండా ఆకతాయిగా తిరుగుతున్న యువత మధ్య వయస్కులైన స్త్రీలతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇటువంటి చెడు అలవాట్లు ఉన్న వ్యక్తుల గురించి పోలీసులకు ప్రజలు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విద్యార్థులు బాలికలు మహిళలకు సంబంధించి సకాలంలో పోలీసులకు ఫిర్యాదులు అందితే క్షేమంగా వారిని కాపాడగలుగుతామన్నారు. నిన్నటి రోజున పరిగి మండలంలో ఓ బాలిక అదృశ్యమైనట్లు సకాలంలో ఫిర్యాదు రావడంతో గంటల వ్యవధిలోని ఆమెను క్షేమంగా కాపాడగలిగినట్లు ఎస్పీ తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# అద్దె భవనంలో ప్రభుత్వ కార్యాలయం

– స్థలం కేటాయించి బిల్డింగ్ నిర్మాణం మరిచారు – ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం తెస్తున్నా అద్దె భవనంలోనే ప్రభుత్వ కార్యాలయం









చిలమత్తూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూర్చే కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతోంది. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండల కేంద్రంలో ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాం శంగా మారింది. ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం తెచ్చి పెడుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మండల కేంద్రంలో ఓ అద్దె ఇంటిలో నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు కూడా లేని అద్దె భవనంలో నిర్వహిస్తుండడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి సంబంధించి 1996లో స్థలాన్ని కేటాయించారు. అప్పటి తహసిల్దార్ సత్యనారాయణమూర్తి ఆగస్టు 21వ తేదీ 1996లో సర్వేనెంబర్ 335-1, 335-2, 335-6లో స్థానిక వెలుగు కార్యాలయం ముందు భాగంలో ఉన్న 11 సెంట్ల భూమిని కేటాయించారు. సబ్ రిజిస్టార్ కార్యాలయం బాడుగ ఇంటిలో ఉండడంతో ప్రజలకు సరైన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చిలమత్తూరు మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్, సబ్ రిజిస్ట్రార్ లు మాత్రమే బాడుగ భవనాలలో కొనసాగిస్తున్నారు. ఈ రెండు ఇక్కడే ఉండడంతో స్థానిక ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది. వాహనాల పార్కింగ్ కూడా వీలు లేకుండా మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో సబ్ రిజిస్టర్ రాందాస్ ఉన్న సమయంలో సబ్ రిజిస్టర్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు 97 లక్షల కేటాయించినట్లు, దీనికి సంబంధించిన ఇంజనీరింగ్ అధికారి ఎస్టిమేషన్ కూడా పూర్తి చేశారని అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో కేటాయించిన నిధులు వెనక్కి వెళ్ళినట్లు సంబంధిత అధికారులు భారీ ఎత్తున చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం సబ్ రిజిస్టార్ కార్యాలయానికి నిధులు కేటాయించి నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని మండల పరిధిలోని గోరంట్ల లేపాక్షి సోమందేపల్లి చిలమత్తూరు మండలాల ప్రజలు వాపోతున్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

సక్రమంగా లబ్ధిదారులకు

# అందని రేషన్ సరుకులు

– కార్మిక సంఘం నాయకుల ఆందోళన

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని మసీద్ సర్కిల్ నందు గల ప్రభుత్వ చౌక దుకాణం 1248043 నందు డీలర్ రమేష్ రేషన్ కార్డు లబ్ధి దారులకు సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేయడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని వివిధ కార్మిక సంఘాల నాయకులు రేషన్ షాప్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బియ్యం మాత్రమే ఇచ్చి చక్కెర, బ్యాళ్లు, జొన్నలు, సబ్బులు ఇవ్వడం లేదన్నారు. కార్డు దారులు వ్యవసాయ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల దృష్టికి తీసుకురావడంతో సంఘం నాయకులు స్వర్ణలత, కొండా వెంకటేశులు ఇరువురు ఆదివారం ఉదయం ప్రభుత్వ చౌక దుకాణం దగ్గరకు చేరుకొని డీలర్ రమేష్ తో సబ్బులు, బ్యాళ్లు, జొన్నలు, చక్కెర ఎందుకు ఇవ్వడం లేదని ఇవ్వకూడదని ఎవరు చెప్పారని ప్రభుత్వ ఆదేశాలు ఏమన్నా ఉంటే ఇవ్వాలని కార్డుదారులకు మోసం చేయడం మంచిది కాదని గిట్టుబాటు కాకపోతే తప్పుకోవాలనీ డిమాండ్ చేశారు. అక్కడే ఉన్న రేషన్ కార్డుదారులు కూడా డీలర్ ని ప్రశ్నించారు. అన్ని రకాల సరుకులు కార్డుదారులకు ఇవ్వకపోతే రేపు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. అప్పటికే డీలర్ రమేష్ కు ప్రభుత్వ అధికారి స్టాకిస్ట్ మనోహర్ ఫోన్ చేసి విషయం అడగగా అధికారి కూడా అన్ని రకాల వస్తువులు ఇవ్వాలని లేదంటే నిలిపివేస్తామని హెచ్చరించారు. డీలర్ రమేష్ గత్యంతరం లేక కార్డుదారులకు అన్ని రకాల సరుకుల ఇస్తామని నాయకులకు, కార్డుదారులకు ఇస్తానని హామీ ఇచ్చారు.



# ప్రశాంతి నిలయంలో అలరించిన నాటక ప్రదర్శన

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో హైదరాబాద్ భక్తుల పర్తియాత్రలో భాగంగా ఆదివారం ఉదయం ప్రముఖ కర్ణాటక గాయకురాలు సౌమ్య వారణాసి అద్భుతమైన సంగీత గానకచేరిని నిర్వహించారు. ఈ సంగీత కచేరి అద్భుతమైన అమ్మ వారి కీర్తన తో ప్రారంభించబడింది. సౌమ్య ప్రముఖ గాయకులైన మల్లాది బ్రదర్స్ దగ్గర శిక్షణ పొంది, 1999 నుండి ప్రపంచవ్యాప్తంగా వేయక పైగా కచేరీలు నిర్వహించింది. ఈమె నిర్వహించిన సంగీత కచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకొనింది. సాయంత్రం హైదరాబాద్కు చెందిన బాలవికాస్ విద్యార్థులు నిర్వహించిన బలవంతుడు హనుమంతుడు అనే నాటక ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనలో రామాయణంలోని హనుమంతుని ప్రాసిష్యాన్ని తెలిపే విధంగా నిర్వహించారు. పర్తియాత్ర ప్రాముఖ్యతను తెలిపే విధంగా నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు విద్యార్థులు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రతి పేదవాడికి

# కంటి వెలుగును ప్రసాదించడమే కర్తవ్యం

**- లయన్స్ క్లబ్ కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి కంటి వెలుగును ప్రసాదించడమే మా కర్తవ్యం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు, కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి ఉలవల నాగరాజు, సభ నిర్వాహకులు వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లయన్స్ ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి క్యాంపు దాతగా కీర్తిశేషులు మెటికల చెన్నమ్మ, కీర్తిశేషులు మెటికల చెన్నప్ప జ్ఞాపకార్థం కుమారుడు లయన్ మెడికల కుల్లాయప్ప వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల తాము కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనంతపురం డిఆర్టిఏ వెలుగు పీడీ. ఈశ్వరయ్య, అనంతపురం ఫిజికల్ డైరెక్టర్ సునీత పాల్గొన్నారు అని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ కమిటీ వారు మాట్లాడుతూ భారత దేశంలోనే లయన్స్ క్లబ్ ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు వేలాదిమందికి లయన్స్ క్లబ్ ద్వారా కంటి వెలుగును ప్రసాదించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కంటిలోని శుక్లమును తొలగించి కంటిచూపు కోసం మా వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. నేడు లయన్స్ క్లబ్ సేవలు పేదలకు వరంలాగా మారడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 58 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 35 మంది ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు ఈశ్వరయ్య, సునీత మాట్లాడుతూ కంటి చూపును కలిగించడంలో ధర్మవరం లైన్స్ క్లబ్ ముందంజలో ఉందని, ఇందుకు అందరూ ఎంతో రుణపడి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా సమాజంలో నేత్రదానం కూడా చేస్తే ఇరువురికి కంటి చూపు లభిస్తుందని తెలిపారు. కావున ప్రతి పేదవాడు లైన్స్ క్లబ్ సేవలను వినియోగించుకున్నప్పుడే క్లబ్ కు మంచి గుర్తింపు లభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మోహన్దాస్, గోశే రాధాకృష్ణ, రాజగోపాల్, పళ్లెం వేణుగోపాల్ ,పుట్లూరు నరసింహులు, సాగా సురేష్, వెంకటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి వంటతోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుంది




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మంచి వంటలోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని, ఇంటి వంటనే ప్రతి ఒక్కరూ ఇష్టపడితే చక్కటి ఆరోగ్యంతో కూడిన భవిష్యత్తు లభిస్తుందని డిప్యూటీ ఎమ్మార్వో లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని కోర్టు రోడ్డు లక్ష్మీ హెచ్పి గ్యాస్ ఏజెన్సీదారులు గోవిందు చౌదరి వారి స్వగృహ ఆవరణములో"హమారా రసోయ్-హమారా జవాబు దారి"అన్న అంశంలో భాగం గా"వంటగది-మన బాధ్యత"అన్న విషయంపై మహిళలకు అవగాహన సదస్సుతోపాటు పాటించాల్సిన విధి విధానాలు జాగ్రత్తలు గూర్చి వివరించడం జరిగింది. అనంతరం 20 మంది మహిళలచే వివిధ రకాల వంట పోటీలను నిర్వహించారు. ఈ వంట పోటీలో రుచిగా చేసే వంటకాలపై ప్రత్యేక శ్రద్ధను ఘనపరిచి 5 మంది మహిళలను విజేతగా ప్రకటించారు. అనంతరం ముఖ్య అతిధి లక్ష్మీదేవి చేత బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీదేవి తో పాటు గ్యాస్ ఏజెన్సీదారులు గోవిందు చౌదరి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇంటి వంటపై తక్కువ మమకారం చూపుతూ, బయట ఆహారాన్ని తినడం వల్ల అనేక రోగాలను కొని తెచ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. కానీ ఇంటి వంటలు గల రుచి మరో చోట ఉండదని తెలిపారు. మహిళలు కూడా చక్కటి వంట చేసేందుకు ఇష్ట పూర్వకంగా చేసినప్పుడే అది రుచికరంగా ఉంటుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు పట్ల మహిళలు గ్యాస్ ఏజెన్సీదారులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి చౌదరి, అనంతశయన, గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు : ఎస్సై



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని ఆకులేడు, గురుగుంట్ల గ్రామస్తులతో శింగనమల ఎస్సై శరత్ చంద్ర ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని సూచించారు.ప్రజలంతా ఎటువంటి నేరాల జోలికి వెళ్ళకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు.సైబర్ నేరాలకు చాలా దూరంగా వుండాలని సూచించారు.కేబుల్ వైర్ల దొంగతనాలు,అక్రమ ఇసుక అక్రమ రవాణా వంటి వాటికి దూరంగా వుండాలన్నారు. అనవసరంగా రాత్రి సమయాలలో తిరగకూడదని తెలియజేశారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేశారు.బెల్ట్ షాపులు నిర్వహిస్తూ పట్టుబడితే శిక్ష తప్పదని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి సమస్యలున్న పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు విన్నవించుకోవచ్చని ఆయన తెలియజేశారు. గ్రామంలో ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6న జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి

**- ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రేష్**




**కనేకల్లు మేజర్ న్యూస్ :** ఈ నెల 6వ తేదీన రాయదుర్గంలో జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సభ్యుడు కొట్రే ష్ పిలుపునిచ్చారు. సందర్భంగా కొట్రెస్ మాట్లాడుతూ రాయదుర్గం, తాలూకాలో 2025 జనవరి 6న అనంతపురం జిల్లా నిర్మాణ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలను ఉద్దేశించి కణేకల్ (మ) మండలం స్థానిక సీపీఐ కార్యాలయం లో నూతన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులుగా హేమంత్ కుమార్ రాజేష్లతో పట్టు 9 మంది కమిటీ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. అదేవిధంగా మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమైనది యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావజాలం లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని పెంపొందించడానికి అఖిల భారత యువజన సమైక్య నిరంతరం కృషి చేస్తున్నది. దేశం కోసం ప్రాణార్పణం చేసిన భగత్ సింగ్ రాజ్గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు కన్నీగంటి హనుమంతురావ్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికి గుచ్చుకొని 1934లో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర యువజన సమైక్య స్వాతంత్రోద్యమంలో యువతను సమీకరించి విరోచితమైన పోరాటం చేసింది దేశాన్ని పట్టిపీడిస్తున్న తెల్లదొరలను తరిమింది దేశ స్వతంత్ర అనంతరం నల్లదొరల దోపిడి నుంచి అడ్డుకునేందుకు 1959 మే 3న అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్గా ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో 2025 జనవరి 6న రాయదుర్గంలో జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో యువత మేలుకోవాలి చైతన్యం పొందాలి సంఘటితం కావాలి సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై కన్నెర చేయాలి ప్రగతిశీల ఉద్యమాల బాట పట్టాలి దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌత్వాన్ని కాపాడుకుంటూ ప్రజాస్వామ్యం లౌకిక వ్యవస్థల పటిష్టత కోసం త్యాగధనుల ఆశయ సాధన కోసం పోరాడి సమగ్ర యువజన విధానానికై నడుం కట్టాలి దేశాన్ని దోచుకుతింటున్న కార్పొరేట్ల సంపద పుణం పంపిణీకి ఉద్యమించాలి. అంతరాలు లేని నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఉద్యమించాలని వారికి పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు కుమార్, నాయకులు జయరాం గురు, మధు, వెంకీ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సురభి ఆధ్వర్యంలో అన్న సమర్పణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం లో విద్యార్థులకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. కార్తీక మాసం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమానికి, శ్రీ సత్యసాయి వృద్ధాశ్రమం రెవెన్యూ కాలనీ అనంతపురం ఆశ్రమంలో ఉన్న విశ్రాంత ఉద్యోగి రెవెన్యూ శాఖ విరూపాక్షయ్య సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూపేదలకు సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, నల్లప్ప, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో కార్తీక మాస ముగింపు పూజలు

**- భక్తులకు అన్నదానం నిర్వహించిన మాజీ మేయర్ రాగే పరుశురాం, కార్పొరేటర్ బండి నాగమణి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** నగరంలోనిపాతవూరు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం దేవాలయంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానంను మాజీ మేయర్ రాగే పరశురామ్ ,కార్పొరేటర్ బండి నాగమణి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కార్తీక మాసం ముగింపు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం దాతలు ఇచ్చిన విరాళాలతో చేపడతామన్నారు. అనంతరం విరాళాలు ఇచ్చిన దాతలకు సన్మానం చేశారు. దాతల సహకారంతో ముందు మందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు ఎస్టిశేఖర్, నాగరాజు, గోసల లక్ష్మన్న,ప్రసన్న,మంజు,నవీన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించిన దండు

శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్రనాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమితులైన యం.ఆదినారాయణ ను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు.అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ శింగనమల మండలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమాలలో నన్ను ప్రోత్సహించి తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా, ఇంటిగ్రేడ్ శిక్షణ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ గా బాధ్యతలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం లో అక్రమ మద్యం అమ్మకాలను ప్రశ్నించినందుకు నాపైన నా కుటుంబ సభ్యులపైన దాడి చేసిన సమయంలో నా కుటుంబానికి అండగా నిలిచి నా కుటుంబ సభ్యుల్ని ఓదార్చి అండగా నిలిచి నన్ను ప్రోత్సహించిన దండు శీనా అన్నకు రుణపడి వుంటామని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడి బీసీ కులాల్లో వెనకబడినటువంటి నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన నన్ను ప్రోత్సహించి, నా మీద నమ్మకంతో ఈ స్థాయికి ఎదగడానికి నాకు సహకారాలు అందించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులుకు నాతో పాటు నా



కుటుంబ సభ్యులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, అనంతపురం పార్లమెంటు బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం,బీసీ సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, వాణిజ్యవిభాగం పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి దేరంగుల శంకరయ్య, దండు సతీష్,శింగనమల మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, దండు ప్రకాష్,కల్లుమడి నల్లప్ప, రంగస్వామి, సోమప్ప, పుల్లయ్య, నాయి బ్రాహ్మణ పార్లమెంట్ సభ్యులు వెంకటప్ప, తాడిమర్రి సురేంద్ర, ఐటిడిపి చాంపియన్ మునీంద్ర, బాబావలి,కాయల శివశంకర్,సూరి పాల్గొన్నారు.

# అనంతపురం ఎంపి అంబికాను కలిసిన ఆల్ మేవా నాయకులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ను ఆదివారం ఉదయం అనంతపురం లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎంపి ని వివరిస్తూ పార్లమెంట్ సమావేశాలలో ముస్లిం మైనారిటీ సమాజానికి సంబంధించి వక్ఫ్ బోర్డు బిల్లుకు తెలుగుదేశం పార్టీ తరఫున బిల్లు ప్రవేశ పెట్టకుండా వ్యతిరేకించాలని కోరారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అన్ని వర్గాలతో పాటు ముస్లిం సమాజానికి కూడా అండగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొనడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముస్లిం హక్కులను హరించే విధంగా ఉన్నాయనిముఖ్యంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల ఆదాయం ద్వారా సమాజంలోని పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రోత్సహించడం , ముస్లిం స్మశాన వాటికల అభివృద్ధి, పేద ప్రజల యొక్క సంక్షేమం కోసం మాత్రమే వినియోగించ వలసి ఉంటుందని తెలిపారు. ఇలాంటి తరుణంలో ఒక బోర్డ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం అన్యాయంగా పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా తెలుగుదేశం ఎంపీగా తమరు వ్యతిరేకించాలని యావత్ ముస్లిం సమాజం తరఫున ఆల్ మేవా నాయకులు కోరారు. దీనికై తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా సవరణలు రద్దు చేయాలని అనేకమంది ముస్లిం మత పెద్దలు, వివిధ సంఘాల నాయకులు కలిసి తెలియజేయడం జరిగినట్లు ఎంపీకి గుర్తు చేశారు. అందువల్ల సంస్థ లక్ష్యాలకు ముస్లింల అస్థిత్వానికి ఎంతో ప్రమాదకరంగా నష్టంగా ఉన్న ఈ బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నది ముస్లిం సమాజం యొక్క ప్రధాన డిమాండ్ అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు వలన అక్రమదారులకు పట్టం కట్టే విధంగా ఉందని యావత్ ముస్లిం ప్రజానీకం భావిస్తోందని ఎన్ఆర్‌సిసిఏ కంటే ఎంతో ప్రమాదకరమైన ఈ బిల్లును రద్దు చేయుటకు సహాయ సహకారాలు అందించాలని ముస్లిం మైనార్టీ ప్రజల తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉద్యోగుల సంక్షేమం జిల్లా అధ్యక్షులు షేక్షావలి, జిలాన్ అబ్దుల్ రసూల్, మహబూబ్ బాషా,దౌలా తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమిస్తాం.. ఏపీటీఎఫ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక పొట్టి శ్రీరాములు నగర పాలక ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్ రఘురాం రెడ్డి, పూర్వ కార్యదర్శి శబి నరసింహులు, రాష్ట్ర కార్యదర్శి జి. పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయులకు ఉన్నటువంటి సమస్యలు అన్నిటిని తక్షణమే పరిష్కరిస్తామని గ్రామీణ విద్యారంగాన్ని విచినం చేసిన జీవో నెంబర్ 117 రద్దు చేస్తామని 12వ పిఆర్సి మంచి ఫిట్మెంట్‌తో అమలు చేస్తామని ఆలస్యమైన ఎడల మెరుగైన మధ్యంతర భృతిని అందిస్తామని బకాయి పడ్డ పిఎఫ్ లోన్లు ఎపిసిఎల్ఐ లోన్లు నగదు సంపాదిత సెలవులు అన్ని రకాల ఆర్థిక సౌరభ్యాలను అందిస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం ఏ ఒక్కటని తీర్చక పోగా కొత్త సమస్యలను సృష్టిస్తూ అపార్ టైం టేబుల్, ఆవాస శిక్షణ కార్యక్రమాల నూతన యాప్ల అనేక పేర్లతో విద్యారంగాన్ని తిరోగమన దిశగా వెళ్లడానికి బలవంతంగా ఉపాధ్యాయులపై తుద్దుతోందన్నారు. బోధనేతర పనులతోనే కాలయాపన చేస్తూ సకాలంలో సిలబస్ పూర్తి కాకుండా ప్రజల్లో ఉపాధ్యాయులను బాధ్యులుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నెలవారీ ప్రమోషన్లను పక్కనపెట్టి




ఇంగ్లీషు తెలుగు హిందీ ఉర్దూ పాఠశాల సహాయకుల ప్రమోషన్లు చేపట్టాక ఆయా పాఠశాలలో భాషా బోధన కుంటపడింది కావున తక్షణమే ప్రభుత్వం ఉపాధ్యాయ రంగం అభివృద్ధికి సహకరించి తక్షణమే 12వ పిఆర్సిని అమలు చేయాలని లేనియెడల 30 శాతం మధ్యంతర మృతిని అందించాలని, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని అపార్ ప్రక్రియ బాధితుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని పెంచిన పాఠశాల సమయాలను ఉపసంహరించుకోవాలని అన్ని రకాల ప్రమోషన్లను నెలవారి చేపట్టాలని అన్ని రకాల గ్రాండ్లను శాంక్షన్ చేయాలని బకాయి పడ్డ అన్ని రకాల ఆర్థిక సౌలభ్యాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజుమోహన్ రెడ్డి సతీష్ కుమార్, కార్యదర్శులు రామాంజనేయులు, నరేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి వెంకట రమణ సుహైల్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత కాలనీ సమస్యపై నేడు ధర్నా

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్లకుంట క్రాస్ దళితవాడలో సమస్యలపై కొత్తచెరువు ఎంపీడీవో కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం. ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న కోశాధికారి,వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా మామిళ్ళకుంట క్రాస్ దళితవాడలో ఆదివారం వారు పర్యటించారు. కాలనీలో మురుగునీరు ,తొలగించి తక్షణం వీధిలైట్లు వేయాలని కాలువలు ఏర్పాటు చేయాలని గత నెల 23 న పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కాలనీవాసులతో కలిసి ఎంపీడీవో నటరాజ్ కి అందజేశామని. స్పందించిన ఎంపీడీవో తక్షణ వీధిలైట్లు ఏర్పాటు చేసి కాలువల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నెల రోజులవుతున్న పరిష్కారం చేయలేదనీ తెలిపారు. అందుచేత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. కాలనీవాసులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రమాదేవి , లక్ష్మక్క , వెంకటేశులు , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో మొదటి స్థానం మాగే చెరువు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని మాగే చెరువు పంచాయతీలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మొదటి స్థానంలో ఉందని సర్పంచ్ బి నర్సింహులు పేర్కొన్నారు. శనివారం పంచాయతీలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణమని అయితే నియోజకవర్గంలో తమ పంచాయతీలో అత్యధిక



సభ్యత్వాలను నమోదు చేసినట్లు నియోజకవర్గంలోని మొదటి స్థానంలో ఉన్నట్లు ఆయన తెలియజేశారు. ఇంటింటికి వెళ్లి సభ్యత్వం నమోదు చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఉపయోగాలపై వివరిస్తూ సభ్యత్వాల నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, క్రిష్టప్ప తదితరులు ఉన్నారు.

# ప్రతి విద్యార్థి ధైర్య సాహసాలు పెంపొందించుకోవాలి - డిఎస్‌పి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి చుట్టుపక్కల జరుగుతున్న ప్రతి విషయాన్ని గమనిస్తూ ధైర్య సాహసాల పెంపొందించుకొని ముందుకు సాగాలని డి.ఎస్.పి వెంకటేష్ పేర్కొ న్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలకు హాజరై ఆడపిల్లలు బాగా ధైర్యంగా సమాజంలో ఉండాలని ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్కు



వచ్చి జరిగిన విషయాన్ని తెలపాలని ఏదైనా సమాజంతో ఇబ్బంది ఏర్పడినప్పుడు వెంటనే తెలియజేయాలని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎస్సై రమేష్ బాబు, ఏఎస్ఐ మురళీకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలో టిడిపి నాయకులు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శివానగర్ లో అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలలు ధరించిన భక్తాదులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అందుకు ముఖ్యులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి కుమారుడు బికే సాయి కళ్యాణ్ హాజరయ్యారు. అక్కడికి విచ్చేసిన మాలలు ధరించిన భక్తాదులకు తదితరులకు బోరు గోపాల్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బోర్ గోపాల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బోర్ గోపాల్, రామచంద్ర, గోపాల్ యాదవ్, బాబయ్య, గుట్టె గోవిందు, జెసిబి మారుతి, ఓబులేసు, లక్ష్మీనారాయణ, ఈశ్వరప్ప, ఆయనకు దుశ్శాలువతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, సజ్జప్ప, నవీన్ కుమార్, మూర్తి, అశ్వర్థ నారాయణ, మాలలు ధరించిన భక్తాదులు ఉన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు. : ఎస్ఐ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం వాహన తనిఖీలు చేపట్టినట్లు శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర తెలియజేశారు. ప్రజల భద్రత మరియు రక్షణలో భాగంగా శింగనమల-గార్లదిన్నె ప్రధాన రహదారిలో వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.లైసెన్స్ ,వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు లేనివారికి జరిమానాలు విధించినట్లు తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టామని తెలిపారు.

## వాహనాల తనిఖీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు ఈరోజు విజిబుల్ పోలీసింగ్ , వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రజల భద్రత మరియు రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు %c% రహదారులపై సంచరిస్తూ వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టారు.

## డిప్యూటీ ఆర్ఎంఓను సన్మానించిన ఈసీజీ టెక్నీషియన్లు..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇన్చార్జి డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలతను ఈసీజీ టెక్నీషియన్లు రాజమ్మ, పవన్ కుమార్, శ్రీరాములు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆమె జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన నేపథ్యంలో ఆమెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వృత్తిపై నిబద్ధత వృత్తిలో నైపుణ్యత సాధించడం ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆమె స్పష్టం చేశారు. ఆమె వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## చందన గ్రామంలో 5 విద్యుత్ ట్రాన్స్ ఫారంలు ధ్వంసం

### - అందులోని కాపర్ వైరు, ఆయిల్ చోరీ



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చందన గ్రామంలో శనివారం రాత్రి రైతు పొలాలలోని విద్యుత్ నియంత్రికలను దొంగలు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైరుతోపాటు ఆయిల్ దొంగలించినట్లు రైతులు తెలిపారు. రైతులు సిద్దారెడ్డి గారి సూర్యనారాయణ రెడ్డి పొలంలోని ఓడిపి, నంద్యాల రంగమ్మ పొలంలో 2 డీపీలు రంగారెడ్డి పొలంలో రెండు డీపీలు, మొత్తం 5 డిపి లను దొంగలు ధ్వంసం చేసి అందులో ఉన్న ఆయిల్ కాపర వైర్లను దొంగలించుకొని వెళ్లినట్లు రైతులు తెలిపారు. ఇప్పటికే తమ పొలాలలో అరటి, మొక్కజొన్న పంట సాగు చేసుకుంటున్నామని దీనివలన పంట నష్టపోతామని రైతులు పోయారు. వా రం రోజుల కిందట దైవాలమడుగు గ్రామం లోని పొలాలలో రెండు రోజులపాటు దొంగలు కాపర్ వైర్లు దొంగలించుకుపోవడం ఇప్పుడు చందన రైతుల పొలాలలో 5 ట్రాన్సార్లులు దగ్గం చేసి ఇందులో కాపరు వైరు ఆయిల్ దొంగిలించుకు వెళ్లారని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక నెలలోగా సమర్పించాలి

## - ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ ఏకసభ్య కమీషన్ నివేదిక నెలలోపే సమర్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు కోరారు. ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు , రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ , కార్యక్రమ పరిశీలకులుగా ఎంఎస్పి జాతీయ నేత సొట్ట నరేంద్ర బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దు రామకృష్ణ మాదిగ పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ మున్నంగి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందా నికి ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ తో పాటు ఇతర ఉద్యోగ నియామకాలను వాయిదా వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐతే ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన ఏకసభ్య కమీషన్ తన నివేదికను నెలలోపే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు మాదిగలకు అందదా నికి అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాలలు అడ్డం కులు కల్పిస్తున్నప్పటికీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో త్వరలోనే వర్గీకరణ సాధించుకుంటామని నమ్మకం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల, 63 మండలాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డిసెంబర్ 20 లోపు అన్ని గ్రామాల్లో మండలాల్లో మాదిగ యువకులు, మహిళలు, విద్యార్థులతో కమిటీలు నిర్మించాలని తీర్మానించామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు బందారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, ఎం ఎస్ ప సీనియర్ నేత కె. బి మధు, ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు బందారు చంద్ర, రేకులకుంట రామాంజనేయులు, ఎంఎస్పి నేతలు రాప్తాడు నాగభూషణం, మాదిగ మహిళా సమాఖ్య నేతలు జగ్గుల స్వతంత్ర కుమారి, కొమ్మూరి సునీత, మాదిగ యువసేన బాణాసి శీనా, ఎం ఈ ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గూనివాండ్ల నాగేంద్రనాథ్, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మంజు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు పీకే గంగరాజు, సీనియర్ నేతలు పెద్దిరాజు, ఆదినారాయణ, దబ్బల శ్రీరాములు, గుంతకల్ నరసింహులు, శింగనమల ఓబులేసు, కళ్యాణదుర్గం మారెన్న, యాడికి పుల్లయ్య, నరసనాయినికుంట సూరి, జేసీ శేఖర్, సీఎం నరసింహులు, కళా మండలి నరసింహులు, కసాపురం వెంకటేశు, కళ్యాణదుర్గం తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థుల క్రమశిక్షణ అందరికీ ఆదర్శం

## - 200 మంది విద్యార్థులు క్యూ లైన్ లో వెళుతూ చూపరులను ఆకట్టుకుంటున్నారు

## - భాష సైన్యం వచ్చేస్తోంది అంటున్న ప్రజలు





అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలోని బీసీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగియుండి హాస్టల్ నుండి మోడల్ స్కూల్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉదయం, సాయంత్రం క్యూ లైన్ లో వెళుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. అగళి పట్టణంలో హాస్టల్ విద్యార్థులు నడుచుకుంటూ వస్తున్నార అంటే భాషా సైన్యం వచ్చేస్తోంది అంటూ వార్డెన్ సికిందర్ బాషా గురించి మండల ప్రజలు గొప్పగా చెప్పుకుంటుంటారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం.విద్యార్థికి మంచి క్రమశిక్షణ లేకుంటే ఎంత చదివినా వ్యర్థమే ఉంటారు. సుమారు 200 మంది విద్యార్థులు హాస్టల్ నుండి బయలుదేరి ప్రతిరోజు ఏ టీచర్ లేకున్నా ఒక పద్ధతిగా రోడ్డు సైడ్ లో రోజు నడుచుకుంటూ ఏ వాహనాలకు ఇబ్బంది లేకుండా దారి ఇస్తూ రైలు బండిలో పెట్టెలా వలె వరుస క్రమంలో వెళుతూ చూపరులను ఆకట్టుకుంటున్నారు. వారి క్రమశిక్షణను చూసి ఎవరూ... వార్డెన్ ఇలా క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను చూసి చాలా రోజులు అయింది అని, ఎప్పుడో మేము చిన్నప్పుడు కాన్వెంట్ కు పిల్లలు వెళుతుంటే చూసామని, ఇప్పుడు వీరిని చూస్తున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లోనే విద్యార్థులు క్షణం టీచర్ లేకపోతే ఎగిరి గంతులు వేస్తూ అల్లరి చేసే ఈ రోజుల్లో గురువు లేకున్నా చిన్నపిల్లలు కాన్వెంట్ కు వెళ్లే విధంగా వెళుతుండడం ఆ వార్డెన్ పట్ల విద్యార్థులకు ఉన్న భయం, గురుభక్తి,గౌరవం ఎంతో దాగి ఉంది. ఇలాంటి వార్డెన్ ఉన్న హాస్టల్లో మా పిల్లలను చేర్పించలేదే అని ఎంతోమంది మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ కాలం విద్యార్థులు క్లాసులోనే బీడీ సిగరెట్లు కాల్చుతూ తాగుడుకు అలవాటు పడి గురువులనే ఎదిరించే రోజులు వచ్చాయని గురువులు తమ విద్యార్థులను కొడితే ఎందుకు మా కుమారుడిని కొట్టావని తల్లిదండ్రులు కూడా గురువులపైనే దాడికి దిగే రోజులు ఇప్పుడు ఉన్నాయని మండల ప్రజలు అంటున్నారు. ఇలాంటి తరుణంలో ఎంతో క్రమశిక్షణ నేర్పిన ఆ వార్డెన్ సికిందర్ భాషకు జోహార్లు అంటూ మండల ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

## జోరుగా తెదేపా సభ్యత్వ కార్యక్రమం



మడకశిర, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు పట్టణం లో ఆదివారం 7వ వార్డులో తెదేపా నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు పై ప్రజలకు అవగాహనా కల్పిస్తూ, సభ్యత్వం ద్వారా చేకూరే ప్రయోజనాల ను ప్రజలకు వారు వివరించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయుడు, యూనిట్ ఇన్చార్జ్ ఈశ్వర్, సీనియర్ నాయకుడు కే. ఏ.మారుతి,తలమర్ల పవన్ కుమార్, టౌన్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్, మంజు, విశ్వనాథ్, చిట్టి,చందు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## – రాష్ట్ర ఉపధ్యక్షులు సంతోష్ కుమార్ పిలుపు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అఖిల భారత యువజన సమాఖ్య 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6,7,8,9 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపధ్యక్షుడు సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి పట్టణంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజా అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రాష్ట్ర మహాసభలకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాల నిరుద్యోగులకు ఏ ప్రభుత్వం వచ్చినా తీవ్ర అన్యాయం జరుగుతోందని, చదువుకోన్న విద్యార్థులకు సరైన ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు లేక జిల్లాల నుండి వలసలు పోతున్నారని, నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలు వలసలు పోయి చాలీచాలని జీతాలతో ఒక పూట తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పాలకవర్గ విధానాల వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందని రాష్ట్రంలో మంచినీళ్లు కొరత ఉందేమో గాని, మందు కొరత లేదని యువత గంజాయి, డ్రగ్స్ వాడకంలో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయన్నారు. యువతకు ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, యువతకు ఉపాధి దొరకకపోవడంతో దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు గా గుర్తించినా కూడా ఎన్నో ఇబ్బందులు పడుతూ విద్య, వైద్యం సామాన్య ప్రజలకు ప్రముఖ వ్యాపార రంగంగా మారిందని ఆరోపించారు. 2025 ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 9వరకు జరుగు 22వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలనీ కోరారు. అనంతరం పుట్టపర్తి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల అధ్యక్షులు గోపి నాయక్, ప్రధాన కార్యదర్శి పి.వినోద్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. వీరితో పాటు 9 మందిని కమిటీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు హరి, ఏఐవైఎఫ్ నాయకులు దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షునిగా కుంచపు వెంకటేశులు ఎన్నిక

## – వడ్డెర్లకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి – వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షునిగా కుంచపు వెంకటేసులు
## – క్వారీలలో 30శాతం వాటా కేటాయించాలి – ఉమ్మడి జిల్లాల వడ్డెర్ల సంఘం కార్యవర్గం సమావేశం
## – రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మురళి అధ్యక్షతన నూతన జిల్లా కమిటీ ఎన్నిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వడ్డెర్లకు నామినేటెడ్ పదవులు కేటాయించి, వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ల మురళీ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 5వ రోడ్డులో సాయిబాబా గుడి ఫంక్షన్ హాల్లో వడ్డెర్ల సంఘం నూతన కార్యవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాల నూతన అధ్యక్షునిగా కుంచపు వడ్డే వెంకటేశులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగి హనుమన్న, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్ నాగరాజు, పెనుగొండ శ్రీనివాసులు, జిల్లా కోశాధికారిగా పెద్ద మారెప్ప, జిల్లా కార్యదర్శిగా వెంకటపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పీట్ల సుధాకర్, జిల్లా సెక్రెటరీగా ఆలకుంట నారాయణస్వామి, మొదలగు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మురళి మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా వడ్డెర్ల సంఘంలో ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా, ఉపాధ్యక్షుడుగా, వడ్డెర్ల కోసం పనిచేసిన కుంచపు వడ్డే వెంకటేశులును ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడుగా నియమించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పదివేల మందితో వడ్డెరలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తామన్నారు. వడ్డెర్ల సమస్యల కోసం కృషి చేస్తామన్నారు. కార్యవర్గ సమావేశంలో అనేక వడ్డెర్ల సమస్యల గురించి చర్చించారు. అందులో ముఖ్యంగా ఎస్టీ జాబితాలో వడ్డెరలను చేర్చాలని, పక్క రాష్ట్రాల్లో వడ్డెరలను ఎస్టీలుగా గుర్తించిన ప్రభుత్వాలు ఈ రాష్ట్రంలో ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. అలాగే కొండ క్వారీలలో 25శాతం, యంత్రాలలో 50శాతం సబ్సిడీ రాయితీని కల్పించాలని, జనవరి 11వ తేదీ వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, త్వరలో ఏర్పాటు చేయబోయే నామినేటెడ్ పదవుల్లో ఎమ్మెల్సీలు, రాజ్యసభ తదితర పదవుల్లో అవకాశం కల్పించాలని, అన్ని కాంట్రాక్ట్ పనుల్లో 30శాతం ఆఎండీ లేకుండా అవకాశం కల్పించాలని, వడ్డెర్లు పనిచేసే సమయంలో ప్రమాదవశాస్తూ మరణిస్తే ఆ కుటుంబానికి ఎక్స్రేషియా 25లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లుకుంట వడ్డే అంజినప్ప, నగర అధ్యక్షులు మల్లికార్జున, నగర ప్రధాన కార్యదర్శి వడ్డీ ఆంజనేయులు, గుంతకల్లు రామాంజనేయులు, మునిస్వామి, యాలేరు నాగేంద్ర, యాడికి శేఖర, చెదల రాజు, మల్లెల పెద్దన్న, పీట్లా రవీంద్ర, నార్పల లక్ష్మీదేవి, ముత్యాలమ్మ, గోరంట్ల రామాంజనేయులు, వడ్డే మంజునాథ్, వడ్డెర్ల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల సభను విజయవంతం చేయండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 4న విజయవాడలోని జింఖానా గ్రౌండ్‌లో సీపీఎంఎల్ (లిబరేషన్)పార్టీ న్విహించే ప్రజా హక్కుల సభకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిఎసల్ వలి, జిల్లా నాయకులు సి.పరశురాముడు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సీపీఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో ప్రజాహక్కుల సభ గోడపత్రికలను నాయకులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతో పేరు ప్రజలకు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరునెలలు కావాస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆలసత్వం వహిస్తోందన్నారు. హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడకోసం చేపడుతున్న బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా



సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దింపాకర్ భట్టాచార్యకు హాజరౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వేమన , జిల్లా నాయకులు సుజాత , బాలకృష్ణ, టి.యస్. మహబూబ్ బాషా,తదితరులు పాల్గొన్నారు.



# గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్లో కిమ్స్ సవీరా ఉచిత గుండె వైద్య శిబిరం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆదిమూర్తి నగర్ గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ లో ఆదివారం కిమ్స్ సవీరా, సేవా సమాజం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సందీప్ దాదాపు 50 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఇద్దరిని ఏంజోగ్రామ్ కు రెఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మేనేజర్ బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘం ఎన్నికలు..

## – జీసీటీఏ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కోనంకి శ్రీధర్, కార్యదర్శి ఎం.బాలాజీ నాయక్ ఎన్నిక..





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం (జీసీటీఏ) ఎన్నికలు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరిగాయి. దాదాపు 100 మంది అధ్యాపకులు హాజరయ్యారు. అనంతపురం జిల్లా జీసీటీఏ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కొనంకి శ్రీధర్ ( ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం) 50 ఓట్ల మెజారిటీతో వెంకటేష్ (ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు) పై గెలుపొందారు. ఉమెన్ సెక్రెటరీగా డాక్టర్ శ్రీలేఖ 28 ఓట్లతో ( విష్ణు ప్రియ) పై గెలుపొందారు. జిల్లా కార్యదర్శిగా బాలాజీ నాయక్, జిల్లా ట్రెజరర్‌గా డాక్టర్ నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా పెనుగొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ జయప్ప పాల్గొన్నారు. ఎన్నికల ఫలితాలను వెల్లడించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.పద్మశ్రీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. జీసీటీఏ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీధర్, బాలాజీ నాయక్ ప్రభుత్వ అధ్యాపకుల సమస్యల రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గాని కి అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెచ్ఎల్సీ కాలవలో బాలుడు గల్లంతు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని చాకలి ఐలమ్మ కాలనీకి చెందిన మనోహర్, పద్మావతి దంపతుల కుమారుడు మోహన్‌సాయి (10) ఆదివారం హెచ్ఎల్సీ కాలవలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి గల్లంతయ్యాడు. స్థానిక ప్రజలు కెనాల్లో బాలుడు కోసం ఎక్కడ వెతికిన కనిపించలేదు. కొడుకు కనిపించకపోవడంతో తల్లితండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాగా బాలుడు మోహన్‌సాయి ఐదవ తరగతి చదువుతున్నాడు. బాలుడు ఆచూకి కనపడకపోవడంతో కాలనీలో విషాద చాయలు ఆలుముకున్నాయి.



# ఎయిడ్స్ బాధితులకు ఆసరానిద్దాం - వసుధైక కుటుంబం నిర్మిద్దాం

## - హిందూ, ముస్లిం శాంతి సామరస్య ఐక్యవేదిక కిట్లు పంపిణీ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్ లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ బాధితులను ఆసరానిద్దాం-వసుధైక కుటుంబం నిర్మిద్దాం అనే నినాదం పై జరిగిన ఆచరణాత్మక కార్యక్రమంలో న్యాయసేవా సదస్సు వేదికపై హిందూపురం సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం హిందూ ముస్లిం శాంతి సామరస్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ నాయుడు, రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం బాషా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్, పాల్గొని ఎయిడ్స్ బాధితులకు చైతన్యం తో పాటు ధైర్యం విశ్వాసం నెలకొల్పారు. న్యాయ మూర్తి ఇరవై మంది ఎయిడ్స్ బారిన పడిన చిన్న పిల్లలకు ప్రత్యేకంగా వారితో సంభాషించారు. ఈ కార్యక్రమంలో యాభైమంది ఎయిడ్స్ బాధితులకు దాతలు చీరలు, ప్యాంట్, షర్ట్ లు, కంబళ్ళు, స్వెటర్లు విద్యార్థులకు నోట్ బుక్ లు,




పండ్లు, పౌష్టికాహార భోజనం అందజేశారు. దాతలు ఏసీ నాగరాజు, మంచాల మారుతి, జే. వెంకటస్వామి, నరేంద్ర, షబ్బీర్, సాదిక్, అజ్మతుల్లా ఖాన్, ఉబెదుల్లా హుస్సేన్, హాజీ నాసిర్ అజ్మతుల్లా ఖాన్, ఇందాద్,కు సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, వన్ టౌన్, టు టౌన్ ఇన్స్పెక్టర్ల చేతుల మీదుగా మానవతా మూర్తి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య గంగిరెడ్డి, డాక్టర్ చరణ్, ఐసీడీసీ కౌన్సిలర్ విమల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహం చేరిన పసికందు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సోమందేపల్లి మండల పరిధిలోని చాలుకూరు శివాలయం వద్ద అర్ధరాత్రి లభించిన పశికందు ను ఐసిడిఎస్ సిబ్బంది చేరదీసి ఆ రాత్రి అక్కడే ఉంచుకొని ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని శిశు గృహానికి, సోమందేపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ, సూపర్వైజర్ రజిత ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో శిశు గృహానికి చిన్నారిని తీసుకువచ్చి అప్పగించారు ఇప్పటికే శిశు గృహంలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ బాలునితో ఆ సంఖ్య మూడుకు చేరింది చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది లక్ష్మీ ప్రసన్న, ఆధ్వర్యంలో శిశు గృహ నిర్వాహకులకు బాలుని అందజేశారు. ఇదివరకే శిశు గృహంలో ఉన్న చిన్నారులను దత్తకు తీసుకోవడానికి ఎంతో మంది ముందుకు వస్తున్నారని నిబంధనల మేరకు వారిని దత్తకు ఇచ్చే తంతు కొనసాగుతోందని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

# వర్గీకరణ తరువాతనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తామని హామీపై సీఎంకు కృతజ్ఞతలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తరువాతనే ప్రభుత్వం వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లాలో ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశానికి హాజరైన వారిని ఎస్కేయూ ప్రధానం ద్వారం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కలసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు తరువాతనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణ అమలు తర్వాత ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ త్వరలోనే పున: ప్రారంభిస్తామని తద్వారా మాదిగలు లబ్ధి చేకూరే విధంగా త్వరలో నిర్ణయం తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్ దాస్, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు అమర్ , మధు,హరి గోపాల్, నాయకులు సూరి, జెసి శేఖర్, శివ , భూదెప్ప, మలరాయుడు, రమంజి , ఈరన్న, రాము ,చిరంజీవి ,నాగేంద్ర , మల్లెల శంకర్, తిప్పన్న పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీలను పెంచి మాట తప్పిన కూటమి ప్రభుత్వం

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తాము అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రజలకు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి ప్రజలను మోసం చేశారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ కరెంట్ చార్జీలు పెంచారు.. నేను తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు, ఐదున్నర నెలల్లో ప్రజలపై ఏకంగా రూ.15485 కోట్ల భారం వేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు నమ్మి ఓటు వేస్తే వాళ్ల నడ్డి విరిచేలా కరెంట్ చార్జీలు పెంచడం తగదన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు పెరిగాయని, విద్యుత్ చార్జీల పెంపుతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు పెనుభారంగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీపావళి పండుగ సమయంలో రూ.6072 కోట్ల భారం వేశారని, ఇప్పుడు మరో రూ.9412 కోట్ల భారం వేస్తున్నారని విమర్శించారు. తక్షణం విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాయదుర్గం నియోజకవర్గంలోని నేమకల్లుకు వచ్చిన సీఎం చంద్రబాబు.. 5 టీఎంసీలతో ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణంతో పాటు హెచ్ఎల్సీ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని చెప్పడాన్ని స్వాగతీస్తున్నామని, అయితే ఇది మాటలకే పరిమితం చేయుకుండా యుద్ధప్రతిపదకన నిధులు కేటాయించి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జెసి ప్రభాకర్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.

# ఇకపై వాహన్, సారథి పోర్టల్లోనే రవాణాశాఖ అన్ని సేవలు

## - జిల్లా ఉపరవాణశాఖ కమిషనర్ ఎం.వీర్రాజు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రవాణా శాఖ అందించు అన్ని సేవలను ఈనెల 3నుండి వాహన్, సారధి అనే పోర్టల్ ద్వారా మాత్రమే పొందాలని, ఈ విషయాన్ని వాహనాల యజమానులు, డ్రైవింగ్ లైసెన్సు ధరఖాస్తులందరూ గమనించాలని జిల్లా ఉపరవాణా శాఖ కమిషనర్ ఎం.వీర్రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ప్రగతి పోర్టల్ ద్వారా అందిస్తున్న రవాణా శాఖ సేవలను ఈనెల 2 నుండి నిలిపివేయబడతాయని ఆయన తెలిపారు.




# ప్రశాంతి నిలయంలో సత్యసాయి నేత్రమిత్ర మొబైల్ క్లినిక్ ప్రారంభం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యం లో ఆదివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని నాయకు లను సభ మండపంలో నేత్ర మిత్ర మొబైల్ ఐ క్లినిక్ ను ప్రారంభిం చడం జరిగింది. ఈ మొబైల్ యూనిట్ని సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. ఈ మొబైల్ నెట్ ద్వారా పంజాబ్ మరియు హర్యానా లోని మారుమూల గ్రామాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్ యూనిట్లో ఫండస్ కెమెరా, ఆటో రిఫ్రాక్టర్,స్లిట్ ల్యాంప్, లెన్సో మీటర్ మరియు ముఖ్యమైన లేబరేటరీ పరికరాలు సహా ఆధునిక నేత్ర రోగ నిర్ధారణ సాధనాలతో కూడిన ఈ అధునాతనమైన మొబైల్ ఐ క్లినిక్ వాహనం ద్వారా సేవలను అందించడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో సేవా సంస్థల ప్రతినిధులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఐసీటీసీ మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గంలో అవగాహన మరియు ర్యాలీ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టరు మరియు జిల్లా వైద్య, ఆరోగ్య




శాఖ, డిఎపిసియు(దిశా) ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గం మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ మరియు ప్రభుత్వ అసుప్రతి ఐసీటీసి వారి ఆధ్వర్యంలో హై రిస్క్ గ్రూపుల సహకారంతో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై ర్యాలీ అవగాహన కార్యక్రమంను రాయదుర్గం ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డా మెర్సీ జ్ఞాన సుధ, జెండా ఊపి ప్రారంభించి ర్యాలీతో వినాయక సర్కిల్ వరకు వెళ్ళి అక్కడ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా మెహన్ సాయి, డాక్టర్ రమేష్ మెడికల్ ఆఫీసర్, ఐసీటీసీ కౌన్సిల్ కె కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నషియన్లు అల్తాఫ్ ఉసేన్, మాస్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ పీఎం నీలకంట అకౌంటెడ్ లోకేష్ మరియు స్టాఫ్ ఎన్‌టిసిపి ప్రోగ్రాం నుంచి ఎస్‌టిఎస్ శ్రీకాంత్ నాయక్ ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ బాబు, శ్రీనివాసులుహెల్త్ అసిస్టెంట్, కెటిఎస్ కళాశాల ఎన్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ మరియు విద్యార్థులు, బీసీ హాస్టల్ బాలికలు మరియు వారి సిబ్బంది బాలుర హాస్టల్ విద్యార్థులు ఇందులో భాగంగా పాల్గొనడం జరిగింది. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో ప్రథమ బహుమతి బి ఉష, రెండవ బహుమతి నేత్రవతి, మూడవ బహుమతి ఉషారాణి వీరికి ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ మెర్సీ జ్ఞాన సుధ డా మోహన్ సాయి చేతుల మీదుగా బహుమతులు అందచేయడం జరిగింది.

# హనుమాన్ చాలీసా సామూహిక పారాయణంను విజయవంతం చేయండి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో వచ్చే నెల జనవరి 4న పదివేల మందితో నిర్వహించనున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణమును భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని హనుమాన్ చాలీసా ప్రచార సమితి, శ్రీ పవనసుత యువజన సేవా ట్రస్ట్ సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని శ్రీ కంఠం సర్కిల్ వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాలులో ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ అనేక పీఠాధిపతులు, ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు, విచ్చేయుచున్నారని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి హనుమాన్ చాలీసా సామూహిక పారాయణంలో పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులు కావాలిలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ స్వామి, సుంకు వేణుగోపాల్ , సత్యనారాయణ, ఆకుల రాఘవేంద్ర ,వకిల్ మురళి, రంగాచారి, వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్రాల్డ్ రమణ,ఓలేటి రత్నమయ్య, హర్షద్ జైన్, ప్రకాష్ వీరాంజనేయులు,శ్రీధర్, పవన్, కుమార్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.